News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 01 | సంచిక :308 | ఖమ్మం | సోమవారం,డిసెంబర్ 18, 2023 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# రైతు భరోసా పదెకరాలకే!

**7350 కోట్లుసాయాన్ని రూ.15 వేలకు పెంచడం వల్ల పడే అదనపు భారం**

- అంతకంటే ఎక్కువ భూమి ఉన్నా ఇచ్చేది అంతవరకే..
- రాష్ట్రంలోని ప్రతి రైతుకూ పెట్టుబడి సాయం
- 70లక్షల మంది లబ్ధిదారుల సంఖ్య యథాతథం
- ఎకరానికి రూ.5 వేల నుంచి 7,500కు పెంపు
- రెండు పంటలకూ కలిపి ఏడాదికి రూ.15 వేలు
- వచ్చే వానాకాలం సీజన్ నుంచి అమలు

సీకే న్యూస్ హైదరాబాద్ : : రైతుబంధు పథకం రైతులకు వరమే అయినా, ఆ పథకం ద్వారా భూస్వాములు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇలా ఎందరో అనర్హులకు ప్రజాధనాన్ని అప్పనంగా కట్టబెడుతున్నారని గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు వచ్చిన నేపథ్యంలో... కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాన్ని పునఃసమీక్షించేందుకు కసరత్తు ప్రారంభించింది. ఈ యాసంగి సీజన్ వరకూ గతంలో మాదిరిగానే ఎలాంటి పరిమితులూ లేకుండా రైతుబంధు పంపిణీ చేసి.. వచ్చే వానాకాలం(ఖరీఫ్) సీజన్ నుంచి 10 ఎకరాల పరిమితి(కటాఫ)తో రైతుభరోసా పేరిట నగదు పంపిణీ చేసేలా మార్గదర్శకాలు రూపొందిస్తున్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. పదికి మించి ఎన్ని ఎకరాలు ఉన్నా.. పది ఎకరాలకు మాత్రమే రైతుభరోసా ఇవ్వనున్నట్టు సమాచారం. అంటే ఒక రైతుకు 15 ఎకరాలుంటే.. 10 ఎకరాలకే రైతు భరోసా వస్తుంది. మిగతా ఐదెకరాలకూ రాదు. అలాగే.. ఇప్పటిదాకా ఎకరానికి రూ.5 వేల చొప్పున ఏడాదికి రూ.10 వేలు పంపిణీ చేస్తుండగా.. వచ్చే సీజన్ నుంచి ఒక పంటకు ఎకరానికి రూ.7,500 చొప్పున... ఏడాదికి రూ.15 వేల చొప్పున పంపిణీ చేయనున్నట్టు తెలిసింది. రైతుభరోసా పథకానికి పరిమితులు

వివరాలు 2లో..



## సీఎం రేవంత్ రెడ్డితో ఆర్బీఐ మాజీ గవర్నర్ భేటీ

**ముఖ్యమంత్రి నివాసానికి రఘురాం రాజన్**

**రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అభివృద్ధిపై చర్చ**

**డిప్యూటీ సీఎం భట్టి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు హాజరు**



సీకే న్యూస్ హైదరాబాద్ : :తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ కలుసుకున్నారు. ఆదివారం ఉదయం జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసానికి వెళ్లిన రాజన్.. సీఎం రేవంత్ తో భేటీ అయ్యారు. కేంద్ర ప్రభుత్వానికి ఆర్థిక సలహాదారుగా కూడా వ్యవహరించిన రఘురాం రాజన్ తో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమావేశం అయ్యారు. ఈ సంద ర్భంగా తెలంగాణ ఆర్థిక పరిస్థితి, అభివృద్ధిపై వారు చర్చించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. తన నివాసానికి వచ్చిన రఘురాం రాజన్ ను సీఎం రేవంత్ రెడ్డి ముందుగా శాలువాతో సత్కరించారు. భట్టి, శ్రీధర్ బాబుతో కలిసి

వివరాలు 2లో..

## బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే



సిద్దిపేటలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

విపక్షాలపై ధ్వజమెత్తిన మంత్రి

తొమ్మిదేళ్లు బీజేపీ, బీఆర్ఎస్ నేతలు చెట్టాపట్టాలేసుకుని తిరిగారని వ్యాఖ్యలు

ఇప్పుడెందుకు బీఆర్ఎస్ పై బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారని ప్రశ్న

వివరాలు 2లో..

## ధరణిపై అధికారులకు శిక్షణ ఇవ్వాలె



సీకే న్యూస్ హైదరాబాద్ : ప్రస్తుత పరి స్థితుల్లో గ్రామాల్లో రైతులకు సమస్యలు వస్తే చెప్పుకోవడానికి ఎవరూ లేరని, తహశీల్దార్లకు కూడా పవర్ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి. ఈరోజు రైతులకు సమస్యలు వస్తే సిటీలకు వచ్చే అవసరం వచ్చిందని,

వివరాలు 2లో..

## కాళేశ్వరంలో జరిగిన అవినీతిని బయటపెడతాం



సీకే న్యూస్ హైదరాబాద్ : కాళేశ్వరంలో జరిగిన అవినీతిని బయటపెడతామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. ఏపీ అక్రమంగా నీటిని తరలించుకుపోతున్నా బీఆర్ఎస్ నేతలు ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు.గత ప్రభుత్వ హయాంలో భద్రాచలానికి చెందిన 7 మండలాలు కోల్పోయామన్నారు. ఐటీఐఆర్ తేవడం.. విభజన చట్టం హక్కులను సాధించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. కాంగ్రెస్ పై విమర్శలు చేయడం బంద్ చేయండన్నారు.

## తెలంగాణలో 11 మంది ఐఏఎస్‌ల బదిలీ

**విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా బుర్రా వెంకటేశం, వైద్య శాఖ కార్యదర్శిగా క్రిస్టినా... తెలంగాణలో ఐఏఎస్ ల బదిలీలు**

**ఇటీవల తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్**

**అధికార యంత్రాంగంలో మార్పులు చేర్పులు చేపట్టిన రేవంత్ రెడ్డి సర్కారు**

**తాజాగా రాష్ట్రంలో 11 మంది ఐఏఎస్ లకు స్థానచలనం**

సీకే న్యూస్ హైదరాబాద్ :తెలంగాణలో నూతనంగా అధికారం చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికార యంత్రాంగంలో మార్పులు చేర్పులు చేస్తోంది. తాజాగా, 11 మంది ఐఏఎస్ లను ఇతర పోస్టులకు బదిలీ చేసింది. తాజా బదిలీలపై రాష్ట్ర సీఎస్ శాంతికుమారి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా బుర్రా వెంకటేశంను నియమించారు. ఆయనకు కళాశాల, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ గా అదనపు బాధ్యతలు కూడా అప్పగించారు. వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శిగా క్రిస్టినాను నియమించారు. ప్రస్తుతం మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న అర్వింద్ కుమార్ ను విపత్తు నిర్వహణ శాఖకు బదిలీ చేశారు. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శిగా దాన కిశోర్ ను నియమించిన ప్రభుత్వం, ఆయనకు సీడీఎంఏ, హెచ్ఎండీఏ కమిషనర్ గా అదనపు బాధ్యతలు అప్పగించింది. ఇక, నల్గొండ జిల్లా

వివరాలు 2లో..



# బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే

**హైదరాబాద్ :** తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విపక్షాలపై ధ్వజమెత్తారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటేనని అన్నారు. వారి మాటలు ఒకలా, చేతలు మరోలా ఉంటాయని విమర్శించారు. బీజేపీ వాళ్లు తొమ్మిదేళ్లు బీఆర్ఎస్ తో చెట్టాపట్టాలేసుకుని తిరిగారని శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. అలాంటిది... బీజేపీ నేతలు ఇప్పుడెందుకు బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఇక, కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై విచారణ చేపడతామని మేనిఫెస్టోలో పెట్టామని, ఆ మేరకు మాట నిలుపుకుంటామని శ్రీధర్ బాబు తెలిపారు. మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టుల్లో లోపాలపైనా దర్యాప్తు జరిపిస్తామని స్పష్టం చేశారు.

ప్రజలు మార్పు కోరుకుని కాంగ్రెస్ కు ఓటేశారని, వారు కోరుకున్న మార్పును అన్ని రంగాల్లో చూపిస్తామని పేర్కొన్నారు. పలు రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా ఉండేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. ప్రజలు తమ వాణిని నిర్భయంగా ప్రభుత్వానికి వినిపించవచ్చని అన్నారు. తమ ప్రభుత్వంలో ఎవరిపైనా కక్ష సాధింపు చర్యలు ఉండవని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలోని ప్రజాహిత కార్యక్రమాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని ఉద్ఘాటించారు.

నిరుద్యోగ యువతకు చేయూతనిచ్చేలా ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించామని మంత్రి చెప్పారు. త్వరలోనే నిర్దిష్ట కాలావధితో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని తెలిపారు. సిద్ధిపేటలో మాట్లాడుతూ ఆయన పై వ్యాఖ్యలు చేశారు.

# రైతు భరోసా పదెకరాలకే!

- మొదటి పేజీ తరువాయి

విధించినా లబ్ధిదారుల సంఖ్య ఏమాత్రం తగ్గదు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 70 లక్షల మంది పట్టాదారులుండగా.. వీరందరికీ రైతుభరోసా అందుతుంది. రాష్ట్రంలో 10 ఎకరాల నుంచి 54 ఎకరాల వరకు భూమి ఉన్న రైతులు 1.15 లక్షల మంది ఉన్నారు. వీరి పేరిట 12.50 లక్షల ఎకరాల భూమి ఉంది. అయితే పదెకరాల పరిమితి పెడితే... 1.15 లక్షల మందికి 11.50 లక్షల ఎకరాలకు పెట్టుబడి సాయం అందించాల్సి వస్తుంది. అంటే కటాఫ్ విధించటం ద్వారా కేవలం లక్ష ఎకరాలకు రైతు భరోసా ఆగిపోతుంది. ఎకరానికి రూ.15 వేల చొప్పున ఏడాదికి రూ.150 కోట్లు తగ్గుతుంది. కానీ ఇప్పటివరకూ ఉన్న పెట్టుబడి సాయాన్ని రూ.10 వేల నుంచి రూ.15 వేలకు పెంచటంతో.. 50 శాతం ఆర్థిక భారం పెరుగుతుంది. ఒక లక్ష ఎకరాలకు మినహాయించి.. 1.49 కోట్ల ఎకరాలకు రైతు భరోసా పంపిణీచేయాలంటే... ఏడాదికి రూ. 22,350 కోట్లు అవుతుంది. ఇప్పటివరకూ రైతుబంధు పథకానికి ఏడాదికి అవుతున్న ఖర్చు రూ.15 వేల కోట్లు. అంటే, ఇకపై రూ.7,350 కోట్ల మేర ఆర్థికభారం పెరిగే అవకాశాలున్నాయి. దీనికి సంబంధించి వ్యవసాయశాఖ అధికారులు లెక్కలు తీయటంలో నిమగ్నమైనట్లు సమాచారం.

**2018 నుంచి..**

రైతుబంధు పథకాన్ని 2018 సంవత్సరంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన సంగతి తెలిసిందే. తొలుత ఎకరానికి రూ.4 వేల చొప్పున ఎకరానికి 8 వేలు ఇచ్చారు. రెండు సీజన్లు గడిచిన తర్వాత ఆ మొత్తాన్ని రూ.5 వేలకు పెంచి, ఏడాదికి ఎకరానికి రూ.10 వేల చొప్పున పంపిణీ చేస్తున్నారు. అయితే రైతుబంధు పంపిణీకి అప్పటి ప్రభుత్వం ఎలాంటి కటాఫ్ విధించలేదు. రైతు పేరు మీద ఎంత భూమి ఉంటే అంత భూమికీరైతుబంధు ఇస్తూ వస్తున్నారు. దీంతో చిన్న, సన్నకారు రైతులకంటే.. భూమి ఎక్కువ ఉన్నవారికే లబ్ధి ఎక్కువ జరుగుతోందనే విమర్శలు ఐదేళ్లుగా వస్తున్నాయి. రైతుసంఘాలు, ప్రజాసంఘాలు, వ్యవసాయ విశ్లేషకులు, అప్పటి ప్రతిపక్ష పార్టీలన్నీ కూడా రైతుబంధుకు కొంత పరిమితి విధించాలని డిమాండ్ చేస్తున్నాయి. అయితే గత ప్రభుత్వం ఈ డిమాండ్‌ను పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబం?ధు పథకాన్ని సమీక్షించాలని నిర్ణయించింది. రైతుభరోసా పేరుతో ఎకరానికి రూ. 7,500 చొప్పున పంపిణీ చేయాలని, అదే క్రమంలో కటాఫ్ విధించాలని నిర్ణయించింది. అయితే.. కటాఫను 5 ఎకరాలుగా పెట్టాలా? లేక 10 ఎకరాలా? అనే అంశం పై ప్రభుత్వంలో చర్చ జరగ్గా.. 10 ఎకరాల కటాఫతో ముందుకెళ్లాలనే అభిప్రాయమే మెజారిటీగా వచ్చినట్టు సమాచారం. దీంతో.. రైతులకు ఎంత భూమి ఉన్నా 'రైతుభరోసా' కింద అందించే సాయాన్ని పదెకరాలకు పరిమితం చేయాలనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చినట్లు విశ్వసనీయవర్గాలు తెలిపాయి.

**ఆ భూములపై సర్వే**

ప్రతి సీజన్‌లో కోటిన్నర ఎకరాలకు పెట్టుబడి సాయం ఇస్తున్నప్పటికీ సాగు విస్తీర్ణం మాత్రం కోటిన్నర ఎకరాలు ఉండట్లేదు. వానాకాలంలో కోటి ఎకరాలు దాటుతున్నా యాసంగిలో 75 లక్షల ఎకరాలే. అయితే, ప్రభుత్వం మాత్రం మొత్తం విస్తీర్ణానికీ పెట్టుబడి సాయం అందిస్తోంది. ఇందులో సాగుకు యోగ్యం లేని, రియల్టర్ల చేతుల్లో ఉన్న భూములు, వెంచర్లు, ఫామ్ హౌజ్‌లు కూడా ఉన్నాయి. రాష్ట్రంలో 18.56 లక్షల ఎకరాలు శాశ్వత బీడు. 'సీసీఎల్ఏ' ఇచ్చిన వ్యవసాయ భూముల జాబితాలో, ధరణిలో, పాస్ పుస్తకాల్లో ఈ భూమి విస్తీర్ణం నమోదై ఉండటంతో వ్యవసాయం లెక్కలోకే వస్తున్నాయి. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్- మల్కాజ్‌గిరి, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి జిల్లాల్లో 'నాలా' కన్వర్షన్ కాకుండా సాగు జాబితాలో ఉన్న అతి ఖరీదైన భూములకు సైతం రైతుబంధు అందుతోంది. రియల్టర్ల చేతుల్లో ఉన్న, వ్యవసాయ భూముల్లో అనధికారిక వెంచర్లకు సైతం రైతుబం?ధు అందుతుండటంపై విమర్శలున్నాయి. గత ప్రభుత్వ హయాంలో కొందరు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా రైతుబంధు తీసుకున్నారు. ఈ ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులలో కొందరికి భూములు ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. ఇలాంటి భూములన్నింటిపై సర్వే నిర్వహించాలని, రెవెన్యూ- వ్యవసాయశాఖ అధికారులతో బృందాలు తయారుచేసి... క్షేత్రస్థాయిలో సర్వే చేయించాలని, వ్యవసాయభూముల లెక్కలు పక్కాగా తేల్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది.

# కొత్త ఏడాది.. 2024లో ఏయే రాశుల వారికి బాగుంటుంది..?

2024 వ సంవత్సరంలో జ్యోతిష్య నిపుణుల వివరాల ప్రకారం గ్రహాలు, నక్షత్రాల కలయిక శుభప్రదంగా ఉంది. ఈ పరిస్థితి రాబోయే చాలా నెలలు కొనసాగుతుంది. ఇది మొత్తం 12 రాశులను ప్రభావితం చేస్తుంది. మీ రాశి ఫలం ఆధారంగా మీకు ఆ అదృష్టం ఉందో లేదో తెలుసుకోవాలని అనుకుంటున్నారా? అయితే 2024 కొత్త సంవత్సరంలో ఏ రాశి వారికి ఎలా ఉందో తెలుసుకుందాం. .



**మేషరాశి**

కొత్త(2024) సంవత్సరంలో మేషరాశివారికి నూతన గృహ యోగం వంటి యోగములు అవకాశములు అధికముగా ఉన్నాయి. ఉద్యోగస్తులకు ప్రమోషన్లు ... నిరుద్యోగులకు ఉద్యోగప్రాప్తి .. ధనలాభము కలుగును. అయితే ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్తలె తీసుకోవాలని పండితులు సూచిస్తున్నారు.

**వృషభం**

ఈ సంవత్సరం అదృష్ట రాశుల్లో వృషభం ఒకటి. 2024 మే చివరి వరకు సమృద్ధి, విలాసాలతో నిండి ఉంటుంది. సంవత్సరం పొడవునా అదృష్టం మీ వైపు ఉంటుంది. మీ ఆశలు, కలలను జయించటానికి సిద్ధంగా ఉండండి. మీరు వాటికి చేరుకునేందుకు దగ్గర్లో ఉన్నారు. ఆర్థిక పరంగా ఎలాంటి ఇబ్బందులు ఉండవు. సంతానం విషయంలో కొంత జాగ్రత్త వహించండి.

**మిథున రాశి**

ఈ రాశి వారు కొత్త సంవత్సరంలో చాలా ఉత్సాహంగాఉంటారు. మిథున రాశి వారికి ఈ సమయం వరంలాంటిది. మీరు మీ జీవిత భాగస్వామి నుండి మద్దతు పొందుతారు. ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం ఉంటుంది. విద్యా రంగానికి సంబంధించిన వ్యక్తులకు సమయం అనుకూలంగా ఉంటుంది. జులై నుంచి సెప్టెంబర్ వరకు శుక్రుడు తిరోగమనంలో ఉంటాడు. దాని వల్ల ఆగస్టులో రొమాంటిక్ లైఫ్ సంతోషంగా ఉన్నప్పటికీ కొన్ని నిర్ణయాలు ఆలోచించి తీసుకోవడం మంచిది.

**కర్కాటక రాశి**

ఈ రాశి వారికి 2024 జూన్?తరువాత వృత్తి, వ్యాపారంలో మార్పులు సంభవిస్తాయి. ప్రమోషన్లు రావడం... గుర్తింపు పొందడంతో మీరు చాలా ఆనందంగా జీవితం గడుపుతారు. బాధ్యతలు పెరగడంతో సహోద్యోగుల విషయంలో ఆచితూచి నిర్ణయం తీసుకోవాలి. విదేశీ చదువులకు అనుకూలమైన కాలం. ఆర్థిక పరంగా లాభదాయకంగా ఉంటుంది. కొన్ని రోజుల తర్వాత పరిస్థితిలో మార్పు కనిపిస్తుంది. ఇతరులతో మీ సంబంధాలు ప్రభావితం కానున్నాయి. ఫిబ్రవరి, మార్చి, మే, సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్, డిసెంబర్ లో కొన్ని రోజులు అద్భుతమైన ఆనందాన్ని ఇస్తుంది. ఆగస్టులో భార్య భర్తలు సర్దుకుని ఉంటూ జీవితాన్ని ముందుకు సాగించాలి.

**సింహరాశి**

ఈ రాశి వారు 2024లో దూర ప్రయాణాలు చేయాల్సి ఉంటుంది. మీరు చేసే వృత్తి వ్యాపారంలో కొత్త ఉత్సాహం ఉరకలేస్తుంది. మీ తెలివితేటలను ఉపయోగించి ఎంతో ఉన్నత స్థితికి చేరుకుంటారు. ఎక్కువుగా శారీరక శ్రమ పడే అవకాశం ఉన్నందున ఆరోగ్య విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి. విద్యార్థుల కెరీర్? కు సంబంధించి పురోగతిని సాధిస్తారు.

**కన్య రాశి**

ఈ రాశివారికి 2024 వ సంవత్సరంలో శుభ ఫలితాలు లభిస్తాయి. ఆర్థిక కోణం బలంగా ఉంటుంది. కొత్త పనులు ప్రారంభించేందుకు అనుకూలమైన సమయం. ఉద్యోగ, వ్యాపారాలలో పురోగతికి అవకాశాలు ఉన్నాయి. ఈ సమయం విద్యార్థులకు వరం కంటే తక్కువ కాదు. వైవాహిక జీవితం ఆనందంగా ఉంటుంది. కాని ప్రేమ జీవితం కొంచెం నెమ్మదిగా ప్రారంభమవుతుంది. మార్చి నుంచి మే వరకు సంతోషకరమైన జీవితం గడుపుతారు. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు కాస్త ఇబ్బందులు ఉంటాయి. అక్టోబర్ లో వివాహానికి సంబంధించి చర్చలు జరిగే అవకాశం ఉంది.

**తులారాశి**

2024 వ సంవత్సరంలో తులరాశి వారు శుభవార్తలు వింటారు. మీకు విదేశాల్లో జాబ్ వచ్చే అవకాశం ఉంది. మీరు కారు లేదా ల్యాండ్ లేదా ఆస్తి కొనుగోలు చేసే అవకాశం ఉంది. మీ కష్టానికి తగిన ప్రతిఫలం లభిస్తుంది. అదృష్టం ఎల్లప్పుడూ మీ వెంటే ఉంటుంది. మీ వైవాహిక జీవితం బాగుంటుంది. మీ లవ్ సక్సెస్ అవుతోంది.

**వృశ్చిక రాశి**

2024 మీకు అద్భుతంగా ఉండబోతుంది. మీరు కెరీర్‌లో ఎవరూ ఊహించని స్థాయికి వెళతారు. వ్యాపారవేత్తలు కొత్త సంవత్సరం భారీగా లాభాలను ఇస్తుంది. మీరు అన్ని సమస్యల నుండి బయటపడతారు మీ కుటుంబంలో సంతోషం ఉంటుంది. మీ ఆదాయం పెరుగుతుంది. మీకు లక్ కలిసి వస్తుంది. 2023లో వచ్చిన కష్టాలు రాబోయే సంవత్సరంలో తొలగిపోతాయి.

**ధనుస్సు రాశి**

ఈ రాశి వారు 2024 వ సంవత్సరంలో శుభ ఫలితాలు పొందుతారు. కుటుంబ సభ్యుల నుండి మద్దతు లభిస్తుంది. ఆర్థికంగా లాభపడే అవకాశాలు ఉన్నాయి. గౌరవం, ప్రతిష్టలు పెరుగుతాయి. విద్యా రంగానికి సంబంధించిన వ్యక్తులు శుభ ఫలితాలు పొందుతారు.

**మకర రాశి**

ఈ రాశి వారికి 2024లో మంచి అవకాశాలు వస్తాయి. వృత్తి, వ్యాపారంలో అనుకున్న విజయాలకు దగ్గరగా ఉంటారు. ఆరోగ్య విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రేమ వ్యవహారంలో కొన్ని చిక్కులు తప్పవని జ్యోతిష్య నిపుణులు సూచిస్తున్నారు.

**కుంభ రాశి**

కుంభ రాశి వారికి 2024 వ సంవత్సరంలో చాలా మేలు కలుగుతుంది. ఫిబ్రవరి 14, 2024 మీ జీవితంలో ఒక ప్రాముఖ్యతను సూచిస్తుంది. సమాజంపై మీ ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుంది. వృత్తి, వ్యాపారంలో ప్రమోషన్లు ఉంటాయి. అయితే వచ్చిన అవకాశాన్ని చేజార్చుకోవద్దు. నరాల సంబంధిత వ్యాధులతో బాధపడే అవకాశం ఉంది. ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉంది.

**మీన రాశి**

సంవత్సరం ప్రారంభం మీ కెరీర్‌కు చాలా లాభదాయకంగా ఉంటుంది. మీ కెరీర్‌ను కొత్త శిఖరాలకు నడిపిస్తుంది. మీరు మీ లక్ష్యాల పట్ల విపరీతమైన అంకితభావం మరియు మనస్సాక్షితో మీ పని చేస్తారు. మీరు మీ పనిని పూర్తి నిజాయితీతో నిర్వహిస్తారు. జనవరి నుండి మార్చి వరకు సంవత్సరం ప్రారంభంలో మీరు భారీ ఉద్యోగాన్ని పొందవచ్చు. మీరు పనిపై ఆధిపత్యం చెలాయిస్తారు. ఉన్నతాధికారులు మీ పట్ల సంతృప్తిగా కనిపిస్తారు.

# ధరణిపై అధికారులకు శిక్షణ ఇవ్వాలె

- మొదటి పేజీ తరువాయి

దీని వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారనిచెప్పారు. అధికారులకు లంచం ఇస్తే అన్ని వివరాలు మారిపోతున్నాయని, అలా కాకుండా చూడాలని కోరారు. ప్రతి గ్రామానికి గ్రామ రెవెన్యూ అధికారి ఉండాలని, దాని వల్ల గ్రామస్థాయిలోనే పరిష్కారం దొరుకుతుందని అభిప్రాయపడ్డారు. ధరణి పోర్టల్ సాఫ్ట్ వేర్ పై తహశీల్దార్లకు, కలెక్టర్లకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వాలన్నారు. భూమిపై మంచి అవగాహన ఉన్న మాజీ అధికారులతో కమిటీ వేస్తే.. సమస్య తీరుతుందన్నారు. ఈ కమిటీలో ఒక వర్కింగ్ ఐఏఎస్ ఆఫీసర్ కూడా ఉండాలని సూచించారు.

వాయిస్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ వాసవీ క్లబ్ లో "ధరణిలో మార్పు రావాలి.. భూమాత ఎలా ఉండాలి" అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి, కరుణాకర్ దేశాయి, హైకోర్టు అడ్వకేట్ వేణుగోపాల్ హాజరయ్యారు.

# తెలంగాణలో 11 మంది ఐఏఎస్‌ల బదిలీ

- మొదటి పేజీ తరువాయి

కలెక్టర్ గా ఉన్న ఆర్.వి.కర్ణన్ ను వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ గా నియమించారు. జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ గా సుదర్శన్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శిగా వాకాటి కరుణ, వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ గా టీకే శ్రీదేవి, రోడ్లు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శిగా కేఎస్ శ్రీనివాసరాజును నియమించారు. అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శిగా వాణీ ప్రసాద్ ను నియమించిన ప్రభుత్వం... ఈపీటీఆర్ఐ డీజీగా అదనపు బాధ్యతలను కూడా అప్పగించింది. సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శిగా రాహుల్ బొజ్జాను నియమించారు. ఆయనకు ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు కేటాయించారు.

# నృత్య ప్రదర్శనలో జోగిపేట విద్యార్థినీల ప్రతిభ



జోగిపేటలోని నక్షత్ర స్ఫూర్తి నృత్య అకాడమీ విద్యార్థులు భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలో చక్కటి ప్రతిభను కనబరిచారు. శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని సరసత్వ పరిషత్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో సినీనటుడు చంద్రమోహన్ స్మారకార్థం చిదంబరం నటరాజ కళా నిలయం ఆధ్వర్యంలో ఝుమ్మందినాదం%--%సయ్యంది పాదం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో వివిధ నృత్య అకాడమీలకు చెందిన నృత్య విద్యార్థీనీలు భరతనాట్యం, కూచిపూడి నృత్యాలు చేసి పలువురిని అకట్టుకున్నారు. ఈ నృత్య ప్రదర్శనలో జోగిపేట నక్షత్ర స్ఫూర్తి నృత్య అకాడమీ విద్యార్థీనీలు చక్కటి ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎంపీ వేణుగోపాలచారీ, సినీనటుడు సమీర్‌ల చేతుల మీదుగా విద్యార్థీనీలకు మొమెంటోలను, సర్టిఫికేట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన చిదంబర అకాడమీ నిర్వహకురాలు మంజులను, నక్షత్ర స్ఫూర్తి అకాడమీ నిర్వహకురాలు గీతాయజ్ఞశ్రీలను ప్రత్యేకంగా అభినందించారు. ఆధునిక యుగంలో కంప్యూటర్ పరిజానం, విదేశీ సంస్కృతికి ఆకర్షితులవుతున్న తరుణంలో నృత్యా అకాడమీలను నెలకొల్పి మన సంప్రదాయ నృత్యాల వైపు ఆకర్షితులుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్న వారికి అభినందనలన్నారు. మన దేశ సంప్రదాయ నృత్యా కళను ప్రోత్సహించేందుకు తాము ఎప్పుడు ముందుంటామన్నారు. విద్యార్థీనీలకు భరతనాట్యం, కూచిపూడి నృత్యాలు నేర్పించడం పట్ల వారిలో క్రమశిక్షణ పెరగడంతో పాటు దేశ భక్తి, సమాజం పట్ల గౌరవం పెరుగుతుందని, మానసీక శారీరక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ అకాడమీలకు చెందిన కళాబృందాలు, విద్యార్థీనీలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డితో ఆర్బీఐ మాజీ గవర్నర్ భేటీ

- మొదటి పేజీ తరువాయి

బొకేతో రాజన్ ను స్వాగతించారు. అనంతరం రా ష్ట్రంలో ఆర్థిక సమస్యలపై చర్చించి నట్లు సమాచారం. నిధుల సమీకరణ కు అనుసరించాల్సిన విధానాలపై రఘురాం రాజన్ సూచనలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో సీఎం, మంత్రులతో పాటు సీఎస్ శాంతికుమారి, స్పెషల్ ఫైనాన్స్ సెక్రటరి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరి శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తెలంగాణ.తొలి.అసెంబ్లీ స్పీకర్ కు శుభాకాంక్షలు తెలిపిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**సి కే న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ డిసెంబర్ 17 :**తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ గడ్డం ప్రసాద్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు..బివారి వెంట సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నేను మీతోనే ఉంటాను..మీకు ఎప్పుడూ అందుబాటులో ఉంటాను : కందాళ...

- గెలుపు ఓటములు సహజం..
- పాలేరు నియోజకవర్గంలో అభివృద్ధి చేసింది మనం..
- ప్రజల తీర్పును గౌరవించి వారికి మరింత అందుబాటులో ఉందాం..
- ప్రజలకు మరింత చేరువకావాలి,కొత్త ప్రభుత్వంకు కొంత సమయం ఇద్దాం..



**సికె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం సాయి గణేష్ నగర్ క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు సమీక్ష సమావేశం నిర్వహించిన కందాళ ఉపేందర్ రెడ్డి గారు ఎన్నికలలో గెలుపు ఓటములు సర్వ సాదారణమని తెలిపారు.ఐదేండ్లు గా ప్రజలకు అనేక సేవలు అందించామన్నారు.ప్రజల తీర్పును శిరస వహించాల్సిందే.జీవితంలో గెలుపు ఓటమి సర్వ సాధారణం.కొత్త ప్రభుత్వం కు కొంత సమయం ఇద్దాం.గొడవలకు తగాదాలకు దూరంగా ఉండాలి.పార్టీ విజయం కోసం పని చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాధాలు.వేలాది మంది ఓటర్లు మనకు ఓట్ల ద్వార మద్దతు తెలపడం జరిగిందని,వారికి అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు.అనంతరం బూత్ ల వారిగా తగ్గిన ఓట్లపై అడిగి తెలుసుకున్నారు.

## చర్ల మండలంలో జనాభా ప్రాతిపదికన మీసేవ కేంద్రాలని పొడిగించాలి.

- న్యూడెమోక్రసీ పార్టీ డిమాండ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 17,**చర్ల మండలంలో సుమారు 50 వేల మంది జనాభాకు రెండు మీసేవ కేంద్రాలు నడిపిస్తున్నారని దీనివలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, చర్ల మండలంలో మీసేవ కేంద్రాలను పెంచాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు . అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ మండల్ నాయకులు చిరిగిరి నరేష్ లు మాట్లాడుతూ 50వేల జనాభా గలిగిన చర్ల మండలంలో రెండే మీసేవ కేంద్రాలు ఉండటంతో విద్యార్థుల నుండి మొదలుకొని వృద్ధుల వరకు ఆధార్ అప్డేట్ చేయించుకోవడం సర్టిఫికెట్లు అప్లై చేయడం, ప్రభుత్వ పథకాలకు అప్లై చేయడం ఏదైనా మీ సేవ కేంద్రాల లోనే చేయించాల్సిన పరిస్థితి ఉంది కాబట్టి దీనితో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోజుకి 500 నుండి 1000 మంది వరకు లైనులు కట్టి పనులు పోగొట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు తెలియజేశారు. కావున మండల అధికారులు స్పందించి మీసేవ కేంద్రాలను పొడిగించే విధంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడవలసిన బాధ్యత ఉందని ఈ సందర్భంగా కోరుతున్నాం. విద్యార్థులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడవలసిన బాధ్యత ఈ మండల అధికారులకు ఉన్నదని తెలియజేస్తున్నాం కావున స్పందించి మీసేవ కేంద్రాల ను పొడిగించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ గా కోరుతున్నామని ఈ సమస్యలను పరిష్కరించని యెడల ఉన్నతాధికారులకు నేరుగా ఈ సమస్యలను తెలియజేయాల్సి వస్తుందని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ మండల నాయకులు కనితి భాను ప్రకాష్ బుర్ర సమ్మక్క సబ్కా నాగలక్ష్మి పోడియం రామలక్ష్మి కురసం సమ్మక్క కల్లూరు భవాని అలవాల రమేష్ చిట్టి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ని కలసిన రఘునాథపురం కాంగ్రెస్ శ్రేణులు...



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 17 :**ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గ్రామంలోని పలు రాజకీయ పరిస్థితులపై వారితో చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రేణుక,కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు..

# అసెంబ్లీ లో సీఎం రేవంత్ రెడ్డి నోట బీర్ల ఐలయ్య మాట.



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 17:**బలహీన వర్గాల నుండీ ఆలేరు శాసన సభ్యుడు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అసెంబ్లీలో అడుగు పెట్టాడని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశంలో మాట్లాడారు.శనివారం రోజు అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం పై అభిప్రాయలను సభ్యులు తెలుపగ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సామాజిక న్యాయం చేసిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆలేరు శాసన సభ్యుడు,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బడుగు బలహీన వర్గాల నుండి అసెంబ్లీ లో ఎమ్మెల్యేగా అడుగు పెట్టాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు సంబోధించారు.దీంతో బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే కావడం తో ప్రజలందరూ,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేసారు.

## భద్రాచలం వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి...

- జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశాలు జారీ చేసిన తుమ్మల నాగేశ్వర రావు.
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 17,**భద్రాచలం వద్ద అదనపు వంతెన నిర్మాణ పనులను ఫిబ్రవరి నెలాఖరు వరకు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం భద్రాచలం వద్ద వంతెన నిర్మాణ పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో తీవ్ర జాప్యం జరిగిందని వేగవంతం చేయాలని చెప్పారు. బ్రిడ్జి నిర్మాణానికి తాను 2015 లో శంకుస్థాపన చేస్తే నేటి వరకు పనులను సాగదీస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేస్తూ తక్షణం పనులు ప్రారంభించాలని చెప్పారు వంతెనకు ఇరువైపులా అప్రోచ్ రహదారి పనులను తక్షణమే ప్రారంభించాలని చెప్పారు. దేవస్థానానికి దేశ, విదేశాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని భద్రాచలం పట్టణాన్ని సుందర పట్టణంగా తీర్చిదిద్దేందుకు మోడల్ డివైడర్లు, ఫుట్ పాత్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. అందుకు ప్రతి పాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలం నుండి జగదల్పూర్ వరకు రహదారి పరిస్థితులను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు.ముసలి మడుగు వద్ద వంతెన వెడల్పు పనులను తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అప్రోచ్ రోడ్ నిర్మాణానికి మట్టి దొరకడం లేదని సైట్ ఇంజనీర్ చెప్పిన సమాధానం పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మట్టిని సమకూర్చుకోవాలని చంద్రమండలం నుంచి తీసుకొస్తారా అంటూ ప్రశ్నించారు. పనుల జాప్యంపై మూడుసార్లు తొలగించినప్పటికీ మీలో మార్పు రాలేదని చెప్పారు. పనులను జాప్యం చేయడం తగదని చెప్పారు 2015 లో తాను, గడ్కరీ శంకుస్థాపన చేశామని అప్పటి నుండి ఇప్పటి వరకు పనులు జరుగుతునే ఉన్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఇంకా జాప్యం చేయక యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని చెప్పారు. 90 కోట్ల మంజూరు చేశామని వాటిలో 65 కోట్లు విడుదల కాగా 58 కోట్ల పనులు పూర్తి చేశామని ఇంకనూ 7 కోట్ల పనులు పెండింగ్ లో ఉన్నాయని సైట్ ఇంజనీర్ తెలిపారు.వంతెన తో పాటు రెండు వైపులా అప్రోచ్ రహదారి పనులు చేపట్టాలని చెప్పారు. పిలర్స్ పూర్తి అయ్యాయి కాబట్టి ఇంకా పనుల్లో జాప్యం చేయొద్దని చెప్పారు. సంబంధిత అధికారులు, ఏజన్సీలు సమగ్ర నివేధికలతో కలెక్టర్ కార్యాలయానికి రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పీ డాక్టర్ వినీత్, అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు,
ఎన్ హెచ్ ఈ ఈ యుగంధర్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈ ఈ రాం ప్రసాద్, ఆర్డిఓ మంగి లాల్, ఎన్ హెచ్ డి ఈ శైలజ తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడ్డ కల్తీ పాల వ్యాపారులు...




**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 17 :**కల్తీ పాలను తయారు చేస్తున్న ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డ ఘటన ఆదివారం ఉదయం యాదాద్రి జిల్లాలో జరిగింది.భూదాన్ పోచంపల్లి మండలం కనుముక్కుల,గౌస్ కొండ గ్రామాలకు చెందిన పాండు, అస్గర్ లను భువనగిరి ఎస్వోటీ పోలీసులు అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి మొత్తం 350 లీటర్ల కల్తీ పాలు 2. 100 మిల్లీ లీటర్ల హైడ్రోజన్ పెరాక్సైడ్, 11 డోలోఫర్ స్కిన్డు మిల్క్ ప్యాకెట్స్ స్వాధీనం చేసుకున్నారు.

## పాత గుట్టలో ఐదు రోజులపాటు సుదర్శన నరసింహా మహా యాగం...



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 17 :**యాదాద్రి అనుబంధ దేవాలయం శ్రీ పూర్వ గిరి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో (పాతగుట్ట ) పాంచాహ్నిక దీక్షతో సుదర్శన నారసింహ మహాయాగం ఆదివారం ప్రారంభించారు. ముందుగా విశ్వక్సేన పూజ,పుణ్యావచనం, మృత్సంగ్రహణం,అంకురారోపణతో ప్రారంభించారు.శ్రీ సుదర్శన నరసింహ పాంచాన్నిక ఏకకుండాత్మక యజ్ఞం విశ్వశాంతి నిమిత్తమై లోకకల్యాణార్థమై 5 రోజులపాటు ఈ యాగం కొనసాగుతున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## పెద్దమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి



**సి కే న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ డిసెంబర్ :**మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ మండల చందంపేట గ్రామంలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పెద్దమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు, ఆమె పెద్దమ్మ తల్లికి ఒడి బియ్యం సమర్పించి మొక్కలు తీసుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆమెను సన్మానించారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఆలే కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ముక్కోటి మహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి.



**జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),.డిసెంబర్ 17,**
ముక్కోటి మహోత్సవాలకు భద్రాచలం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఆదివారం దేవాలయం వద్ద ముక్కోటి మహోత్సవ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భద్రాచలం విచ్చేయ భక్తుల సౌకర్యార్థం టికెట్లు ఆన్లైన్ ద్వారా విక్రయిస్తున్నట్లు చెప్పారు.
భక్తులు వచ్చినట్లు ఆన్లైన్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవాలని ఆమె సూచించారు. 22న గోదావరిలో జరిగే స్వామి వారి తెప్పోత్సవం,23న జరుగు స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాలకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సెక్టార్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి సెక్టారులో ఏర్పాట్లు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లు చెప్పారు. భక్తుల రద్దీ దృష్ట్యా రోడ్లపైకి వచ్చిన దుకాణాలను తొలగించాలని ఆమె సూచించారు.అనంతరం సెక్టారులను పరిశీలించి దేవస్థానం అధికారులకు తగు సూచనలు చేశారు.
ఎస్పీ డాక్టర్ వినిత్ మాట్లాడుతూ టికెట్లు కొనుగోలు చేసిన భక్తులు ఒక గంట ముందుగానే వారికి కేటాయించిన సెక్టారులకు చేరుకోవాలని సూచించారు.ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆ రెండు రోజులు పాటు పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని భక్తులు గమనించి అధికారి యాత్రంగానికి సహకరించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో రమాదేవి, ఆలయ ప్రధాన అర్చకులు సీతారామనుజా చార్యులు,
ఆర్డిఓ మంగీలాల్, మండల ప్రత్యేక అధికారి నాగలక్ష్మీ, ఇరిగేషన్ ఈ ఈ రాంప్రసాద్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**సీ కే న్యూస్:**ఫరూఖ్ నగర్ మండలం ఎలికట్ల భవాని మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితరులు.



# పట్టాలు మంజూరు చేశాక భూముల జోలికెళ్ళొద్దు:- తెలంగాణ హైకోర్టు

**సాగు భూముల్లో అడుగు కూడా పెట్టలేదన్న ప్రభుత్వ న్యాయవాది**

**ఏం చేయకుండానే రైతులు ఇక్కడిదాకా వచ్చారా?:- ప్రశ్నించిన హైకోర్టు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (సి.కే న్యూస్) డిసెంబర్ 17:దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించలేదనే చందంగా తయారైంది దుమ్ముగూడెం మండలానికి చెందిన పోడు రైతుల పరిస్థితి. పట్టాలు వచ్చాయన్న రైతుల ఆనందం ఆవిరయ్యేలా ప్రవర్తిస్తున్నారు అటవీ శాఖ అధికారులు. దుమ్ముగూడెం మండలం గౌరవరం గ్రామానికి చెందిన బుద్దుల దూలయ్య మడకం ముత్తయ్య బుద్దుల సీతమ్మ అనే రైతులకు పోడు భూములు ఉన్నాయి. వీరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అటవీ హక్కుల పట్టాలు కూడా మంజూరు చేసింది. అయితే కొంత మేరకే పట్టాలు పొందామని మరికొంత విస్తీర్ణం గల సాగు భూమికి కూడా పట్టాలు పంపిణీ చేయాలని రైతులు అధికారులను కోరుతున్నారు. కానీ రైతులు లేని సమయంలో రైతులకు తెలియకుండా అటవీ అధికారులు సాగు భూములలోకి పొక్లైన్ తో అక్రమంగా ప్రవేశించడమే కాకుండా వేలకు వేలు ఖర్చు చేసి రైతులు వేసుకున్న పత్తి పంటను నాశనం చేస్తూ చేను మధ్య నుండి ట్రెంచ్ కొట్టారు. కష్టపడి సాగు చేస్తున్న పత్తి చేలు ధ్వంసమైన విషయం తెలుసుకున్న రైతులు లబోదిబోమంటూ అటవీ అధికారుల దగ్గరికి వెళ్లి అడిగినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. రైతులకు సరైన సమాధానం కూడా చెప్పకుండా మమ్మల్నే ప్రశ్నిస్తారా అని గ్రామం మొత్తం రీసర్వే చేసి భూములు లాక్కుంటామంటూ అమాయకులైన రైతులపై బెదిరింపులకు దిగారు. దీంతో విధిలేక తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు ఆమాయకులైన ఆదివాసీ రైతులు. శనివారం ఈ కేసును స్వీకరించిన తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. అటవీ శాఖ తరఫున ప్రభుత్వ ప్లీడరు వాదనలు వినిపిస్తూ పట్టా భూముల్లోకి గానీ ఆదివాసీ రైతులు పోడు వ్యవసాయం చేసుకుంటున్న సాగు భూముల్లోకి గానీ అటవీ శాఖ అధికారులు అడుగు పెట్టలేదని కోర్టుకు తెలియజేశారు. అయితే తెలంగాణ హైకోర్టు దీనిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. దుమ్ముగూడెం మండలంలో మాత్రమే కాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజన ప్రాంత రైతులపై అటవీ శాఖ అధికారుల చర్యలు ఇలాగే ఉన్నాయని వ్యాఖ్యానించింది. అటవీ శాఖ అధికారుల వేధింపులు భరించలేకే నిరుపేద గిరిజన రైతులు కోర్టు ఖర్చులు భరించి హైకోర్టు దాకా వచ్చారని... అధికారులు ఇబ్బంది పెట్టకుండానే రైతులు హైకోర్టుదాకా వచ్చారా అంటూ ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. ఇకపై గిరిజనులకు పట్టాలు ఇచ్చిన వ్యవసాయ భూముల్లోకి అధికారులెవరూ అడుగు పెట్టొద్దని ప్రాథమిక ఉత్తర్వులిచ్చింది. తదుపరి ఈ కేసును వచ్చే వారానికి వాయిదా వేసింది.

**తెల్ల కాగితాలపై సంతకాలు చేయాలని వేధిస్తున్నారు:- బాధిత రైతులు**

ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో కేసు నడుస్తున్నా లెక్కచేయకుండా అటవీ శాఖ అధికారులు మాత్రం గిరిజనులను వేధించడం మానడంలేదు. బాధిత రైతులను పిలిపించి పట్టా పుస్తకాలు ఇవ్వండని, తెల్ల కాగితాల్లో సంతకాలు చేయాలని బెదిరిస్తున్నారు. అసలు తెల్ల కాగితాలపై ఎందుకు సంతకాలు చేయాలనే రైతుల ప్రశ్నకు అటవీ శాఖ అధికారులు సమాధానం చెప్పలేదు. గ్రామ స్థాయి అటవీ హక్కుల కమిటీ సభ్యులను కూడా అధికారులు తమ చెప్పుచేతల్లో పెట్టుకున్నారు. పోడు రైతులకు అండగా నిలవాల్సిన గ్రామ కమిటీ సభ్యులు అటవీ శాఖ అధికారుల చేతిలో కీలు బొమ్మలుగా మారి సాటి రైతులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఖాళీ తెల్ల కాగితాలపై సంతకాలు చేయాలని ఒత్తిడి చేయడం గమనార్హం. కోర్టుకు వెళ్లిన రైతులపై వేధింపులు ఎలా ఉన్నాయంటే డిఎఫ్ఓ, డిఆర్.ఓ, ఎఫ్ఆర్ఓ, సెక్షన్ ఆఫీసర్ బీట్ ఆఫీసర్లతో పాటు స్థానిక గ్రామ సర్పంచి ఎంపిపి మరియు గ్రామ అటవీ హక్కుల కమిటీ సభ్యులందరూ ఏకమై హై కోర్టును ఆశ్రయించిన రైతులపై తీవ్ర స్థాయిలో వేధింపులకు దిగుతున్నారు. బాధిత రైతులు గనుక రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో అధికారుల వేధింపులు గురించి ప్రస్తావిస్తే వీరందరిపై కఠిన చర్యలు తప్పవేమో. ఇప్పటికే హైకోర్టు పోడు రైతులకు అనుకూలంగా నిర్ణయం వెలువరించిన నేపథ్యంలో తుది తీర్పు వచ్చేలోపు రైతులను ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే కోర్టు ధిక్కరణ కిందకు వచ్చే అవకాశం ఉంటుంది. అదే గనుక జరిగితే అధికారులతో పాటు వారికి సహకరిస్తూ రైతులను వేధిస్తున్న వారికి ఇబ్బందులు తప్పవు.



పట్టాలు ఇచ్చిన భూముల్లో ఫారెస్ట్ అధికారులు ☝



చేను మధ్యలో త్రవ్విన కందకం మరియు బలవంతంగా జామాయిల్ నాటిస్తున్న దృశ్యం

## సమాజ సేవకురాలు నంది అవార్డ్ గ్రహీత పూసం రవికుమారి కి సన్మానం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 17, స్థానిక అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ నందు సమాజ సేవకురాలు మరియు హ్యూమన్ రైట్స్ జిల్లా సెక్రెటరీ పూసం రవికుమారి కి ఏబీఎన్ 24 వేయి గొంతుకుల సంస్థ కాకతీయ నంది అవార్డ్ వచ్చిన సందర్భంగా గ్రీన్ భద్రాద్రి ప్రతినిదులు మరియు హ్యూమన్ రైట్స్ ప్రతినిదులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ అవార్డ్ గ్రహీత లయన్ డాక్టర్. గోళ్ల భుపతి రావు అధ్యక్షత వహించారు అతిథులుగా డాక్టర్. విజయా రావు, శ్రీనివాసరావు హాజరైనారు. మరియు గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు బి.రాంబాబు, కృష్ణార్జున రావు, లయన్ గాదె మాధవ రెడ్డి, తిరుమల రావు, పుల్లరావు, జింద, మురళి, వీధుల రాంబాబు, గాయకులు చలం, పెద్దిరాజు, అశోక్, శ్రీనివాస్, లు పాటలు పాడారు. ఈ స%శీ%దర్భంగా గోళ్ల భూపతి రావు మాట్లాడుతూ ఇంకా మంచి సేవాకార్యక్రమాలు నిర్వహించలని నంది అవార్డ్ వచ్చినందుకు అభినందలు తెలియచేశారు. సన్మాన గ్రహీత పుసం రవికుమారి మాట్లాడుతూ నన్ను సన్మా నించిన మిత్రులకు శ్రీయోభిలాషులకు క్రుతజ్ఞతలు తెలియచేశారు.

## పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్.



సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.

సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గెలిచిన సందర్భంగా స్థానిక గుడిపాడు కాలనీ వాసులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో పెద్దమ్మ శివాలయం లో ప్రత్యేక పూజలను నిర్వహించినారు దీనికి ముఖ్య అతిథిగా ముఖ్య సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విచ్చేసి పెద్దమ్మ తల్లి,శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల,పట్టణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తెలుగుదేశం నాయుకు,సీపీఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాలు ఇప్పించండి

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ.
- ఎమ్మెల్యే మట్ట రాగమయి కే వినతి పత్రం అందజేత.

సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్న ఫారెస్ట్ అధికారులు పై చర్యలకు చేపట్టండి పోడు భూములకు పట్టాలు ఇప్పించండి సిపిఐ ఆధ్వర్యంలో సత్తుపల్లి ఎమ్మెల్యేని కలిసిన తుమ్మల నగర్ గిరిజన పోడు సాగుదారులు.

సత్తుపల్లి మండలం చెరుకుపల్లి పంచాయతీలో గత 40 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నా భూములు ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా చొరబడి ఇబ్బంది పెట్టడంతో ఈరోజు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ రాగమయి దయానంద్ ని గిరిజనులు కలిసి తమ గూడు వెళ్ళబోసుకున్నారు 40 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూముల్లో ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం చేసి గిరిజన పై అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఇట్టి భూమిని అక్రమంగా ఫారెస్ట్ అధికారులు అక్రమంగా స్వాధీన పరుచుకొని ఇబ్బంది పెట్టారని అయినా దాన్ని వదలకుండా మా పోడు సాగు చేసుకుంటున్నామని దీనికి ఫారెస్ట్ అధికారులు అడ్డుపడి మాపై దౌర్జన్యం చేస్తూ దాడులకు పాల్పడుతున్నారని సత్తుపల్లి ఎమ్మెల్యేకు వివరించారు. ఇట్టి విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి మా సమస్య ను పరిష్కరించాలని గిరిజనులు తమ గోడును వెళ్ళ పోసుకున్నారు . ఇట్టి విషయాన్ని స్పందించిన ఎమ్మెల్యే మీ యొక్క సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని మీ సమస్య తప్ప పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ గడ్డం కృష్ణయ్య ధారబోయిన రాజు తాటి రాజులు తదితరులు ఉన్నారు



# ఘనంగా గ్రంథాలయ ప్రారంభోత్సవం



రూ.2కోట్ల సొంత నిధులతో నిర్మించిన ఎంపీ పార్థసారధిరెడ్డి.

సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్. సత్తుపల్లి పట్టణంలో రెండు కోట్ల రూపాయల వ్యయం తో నిర్మించిన గ్రంథాలయాన్ని ఎమ్మెల్యే మట్టా రాగమయి తో కలిసి రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి ప్రారంభించారు. పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ప్రధాన రహదారి పక్కన రెండు కోట్ల రూపాయల వ్యయంతో బండి పార్థసారథి రెడ్డి సొంత నిధులతో గ్రంథాలయాన్ని నిర్మించారు.గ్రంథాలయంలో అత్యాధునిక సౌకర్యాలను,పుస్తకాలను,కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేసినట్లు ఎంపీ బండి పార్థసారథి రెడ్డి పేర్కొన్నారు. ఎంపీ పూజలు నిర్వహించన అనంతరం నూతన గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థకు అప్పగించినారు. ఇందులో రెండు కాన్ఫరెన్స్ హాళ్లు, డిజిటల్ లైబ్రరీ ఉండడమే కాక ఇతర వసతులు కల్పించినారు. ఎంపీ బండి పార్థసారధిరెడ్డి సత్తుపల్లిలో చదువు కోగా, ఇక్కడి జ్ఞాపకాలను పలుమార్లు గుర్తుచేస్తూ . ఈ ప్రాంత విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పడాలనే సంకల్పంతో రాజ్యసభ సభ్యుడి హోదాలో తొలిసారి సత్తుపల్లికి వచ్చినప్పుడు గ్రంథాలయ నిర్మాణానికి హామీ ఇచ్చారు. అన్ని సౌక ర్యాలు, అవకాశాలు కల్పిస్తే ఇక్కడ విద్యార్థులు పోటీ ప్రపంచంలో రాణిస్తారనే సంకల్పంతో రూ.2కోట్ల నిధులతో ఈ లైబ్రరీని నిర్మించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి, గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ చైర్మన్ వనమా వాసు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కొత్తూరు ప్రభాకర్ రావు ,నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి అభినందనలు తెలియజేస్తున్న ఐ ఎఫ్ టి యు.

- అనుబంధ సింగరేణి కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డ్స్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 17,
మణుగూరు ఏరియా ఐ ఎఫ్ టి యు కాంట్రాక్ట్ కార్మికుల అధ్యక్షులు ఏ మంగీలాల్ మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతన పెంపు కోసం రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చర్యలు మొదలు పెడుతుందని సమాచారం, విప్లవ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దశాబ్దాల కాలంగా పోరాటాలు వినతి పత్రాలను, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను గుర్తించిన పాపాన పోలేదు గత రాష్ట్ర టిఆర్ఎస్ ప్రభుత్వం, కానీ ఈరోజు విప్లవ కార్మిక సంఘాల పోరాటాల ఎజెండా ను గుర్తించి కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ పాలనలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సముచిత న్యాయం జరగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సింగరేణి లో ఉన్న అవకతవకులు పరిశీలిస్తూ ఉన్నత అధికారుల తో కార్మికుల పై జరుగుతున్న శ్రమ దోపిడి విముక్తికై కోల్ ఇండియా లో అమలవుతున్న హైపోర్ కమిటీ వేతనాలు, తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం గెజిట్ చేయకుండా ఉన్న జీవులపై కసరత్తు చేస్తూ కాంట్రాక్ట్ కార్మికుల దుర్భర స్థితిని అర్థం చేసుకొని జీవోలను గెజిట్ చేసే విధంగా కార్మికుల వేతన సవరణ కై చేపట్టిన కార్యక్రమానికి భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు అభినందనలు తెలియజేస్తూ ప్రభుత్వం నుండి కాంట్రాక్ట్ కార్మిక పక్షాన ప్రకటనలు పత్రికలకే పరిమితం కాకుండా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్య శరవేగంగా ముందుకు సాగి సకాలంలో నారయం జరిగి కాంటాక్ట్ కార్మికుల 30 వేల మంది కుటుంబాల్లో వెలుగు నిండాలని వారి ఆకాంక్ష నెరవేరాలని ఐ ఎఫ్ టి యు ఆకాంక్షిస్తుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ రామ్ అవతార్ డి సుధాకర్ డి ప్రభాకర్, సుధాకర్, రమేష్ వినోద్ కుమార్ పి రవి, రాజశేఖర్, భరత్, రవికుమార్, పటేల్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## అమ్మవారికి వెండి కిరీటం అందచేత.

- పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు.
- అమ్మవారిని దర్శించుకున్న ములకలపల్లి ఎస్సై సాయికిషోర్రెడ్డి.





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 17,
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం కావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు, సారె సమర్పించినారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములను స్వీకరించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను ధర్మకర్తలమండలి సభ్యులు ఎస్విఆర్కె. ఆచార్యులు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, చింతా నాగరాజు, కిలారు నాగమల్లేశ్వరరావు, మాలోత్ సువాలి,గంధం వెంగళరావు, సంకా వెంకట రామారావు పర్యవేక్షించినారు.

అమ్మవారికి వెండి కిరీటం అందచేత.

అమ్మవారికి భద్రాచలం, అశోక్నగర్కాలనీకి చెందిన “దుర్గపు నాగరాజు,-వెంకట నాగమణి” దంపతులు సుమారు రూ. 52,000/- విలువ గల 555 గ్రాముల వెండి కిరీటమును సమర్పించినారు. వారికి పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనం ఇవ్వగా ధర్మకర్తల మండలి సభ్యులు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదమును అందచేసినారు.

అమ్మవారిని దర్శించుకున్న ములకలపల్లి ఎస్సై సాయికిషోర్రెడ్డి

ములకలపల్లి ఎస్సై సాయి కిషోర్రెడ్డి కుటుంబసమేతంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదంను అందచేశారు.ద

## ఘనంగా నూతన గ్రంథాలయ ప్రారంభోత్సవం

సీ కే న్యూస్ :ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో రెండు కోట్ల రూపాయల వ్యయం తో నిర్మించిన గ్రంథాలయాన్ని ఎమ్మెల్యే మట్టా రాగమయి తో కలిసి రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి ప్రారంభించారు.
పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ప్రధాన రహదారి పక్కన రెండు కోట్ల రూపాయల వ్యయంతో బండి పార్థసారథి రెడ్డి సొంత నిధులతో గ్రంథాలయాన్ని నిర్మించారు.గ్రంథాలయంలో అత్యాధునిక సౌకర్యాలను,పుస్తకాలను,కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేసినట్లు ఎంపీ బండి పార్థసారథి రెడ్డి పేర్కొన్నారు.
పాఠకులు,విద్యార్థులు,యువత గ్రంథాలయం లోని సౌకర్యలను సద్వినియోగం చేసుకోవాలని జ్ఞానాన్ని పెంచుకోవాలని కోరుకున్నారు.

## శభరిమల తిరుగు ప్రయాణంలో అపశ్రుతి

- "ములుగు జిల్లా మంగపేట మండలానికి చెందిన ఒక స్వాములు"
- "రోడ్డు ప్రమాదంలో స్వామియే శరణమయ్యప్ప"



"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్":ములుగు జిల్లా మంగపేట మండలంలోని చిన్ని మణికంఠ అయ్యప్ప మాల ధరించిన భక్తులు ఇరుముల్లా నిమిత్తం శబరిమలై ప్రయాణమైన భక్తులు. కేరళ రాష్ట్రంలోని మధురై ప్రాంతంలో ఆదివారం మధ్యహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో
ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన ముగ్గరు అయ్యప్ప స్వాములు మృతి చెందారు. మరో ఇద్దరి కి తీవ్రగాయలు కాగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలతో బయటపడి సమీపంలోని ఏరియా ఆసుపత్రి కి ప్రమాదంలో గాయపడిన స్వాములను తరలించారు. శభరిమలైలో అయ్యప్పస్వామి ధర్శించుకుని తిరిగి వస్తున్న క్రమంలో మద్రాసు బైపాస్ లో రోడ్డు ప్రమాదం జరిగింది.
పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గెలిచినప్పుడు పొంగిపోలేదు.

- ఓడినప్పుడు కృంగిపోను.
- ప్రజా తీర్పు శిరసా వహిస్తా.
- అధికారం ఉన్నా లేకున్నా సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల కోసమే..
- మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య .




సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.ఆదివారం మండల పరిధిలోని కందుకూరు గ్రామంలో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సత్తుపల్లి నియోజకవర్గ స్థాయిలో ఐదు మండలాల ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యకర్తలను ఉద్దేశించి సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో కార్యకర్తలు అందరూ నిస్వార్థంగా పనిచేశారని వారి గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త ఎంతో కష్టపడి పని చేశారని, దురదృష్టవశాత్తు తాను ఓడిపోయానని, రాష్ట్రంలో మనం అధికారం కోల్పోయామన్నారు. టిఆర్ఎస్ పార్టీకి ఒడుదడుగులు కొత్త కాదని రానున్న రోజుల్లో పార్లమెంట్ ఎన్నికల రూపంలో పరీక్షలు రాబోతున్నాయి అన్నారు. ఎన్నికలను ఎదుర్కొనేందుకు పక్కా కార్యాచరణతో ముందుకెల్దామని పిలుపునిచ్చారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ ఎన్నో విజయాలు సాధించిందని అయినప్పటికీ కాంగ్రెస్ మన కన్నా బాగా పనిచేస్తారని ప్రజలు నమ్మి అవకాశం ఇచ్చారన్నారు. దుష్ప్రచారం కూడా కొంత పై చేయి సాధించింది అన్నారు. రాష్ట్రం తెచ్చిన పార్టీగా బీఆర్ఎస్ ఎప్పుడు తెలంగాణ ప్రజల పక్షమేనని అన్నారు.
ఈ సమావేశంలో ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, వేంసూరు మండల పార్టీ అధ్యక్షులు పాలా వెంకటరెడ్డి, కంటే వెంకటేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, సి డి సి డైరెక్టర్ పుచ్చకాయల శంకర్ రెడ్డి, కల్లూరు జెడ్పిటిసి కట్ట అజయ్ బాబు కల్లూరు మండల పార్టీ అధ్యక్షుడు పాలెం రామారావు నాయకులు గంగవరపు వెంకటేశ్వరరావు రామకృష్ణ పెనుబల్లి ఎంపీపీ లక్కినేని అలేఖ్య జడ్పిటిసి మోహన్రావు పెల్లి మండల పార్టీ అధ్యక్షులు కనకాల వెంకటరావు కార్యదర్శి బుక్య ప్రసాద్ మాజీ ఏఎంసీ చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు మందడపు అశోక్ కుమార్, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు సత్తుపల్లి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు ప్రేరణ తరగతులు



సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.రీడింగ్ అనేది పరీక్షల సమయంలో అవసరం కొరకు మాత్రమే చదవడం కాదు ఇది ఒక అలవాటుగా మారాలని వ్యక్తిత్వ వికాస బోధకులు, విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరావు అన్నారు.
సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఉన్నతంగా ఎదగటం, ఉత్తమ మార్కులు సాధించడం ఎలా? అనే అంశంపై ఆదివారం మోటివేషన్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు.
ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు ప్రధాన వక్తక మాట్లాడుతూ
మోడ్రన్ గా ఉండటం అంటే
చిరిగిపోయిన కొత్త జీన్స్ ధరించడం కాదు క్రమశిక్షణ అంటే స్వేచ్ఛను కోల్పోవడం కాదు చదవడం మానేసిన వారు కొత్త సబ్జెక్టు నేర్చుకోలేరని
గతంలో చదువుకుని వర్తమానంలో చదవకపోతే భవిష్యత్తులో చదువుకున్న నిరక్షరాస్యులుగా మిగలాల్సి వస్తుందని ఉపాధ్యాయులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, పెనుబల్లి ,వేంసూరు, కల్లూరు మండలాలకు చెందిన వసతి గృహాల సంక్షేమ అధికారులు వెంకటేశ్వరరావు, కృష్ణ, దారుగా బి, శ్రీనివాస్ , పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు సుపరిపాలన అందించేందుకు అన్ని శాఖలను బలోపేతం చేయాలి.

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 17,భద్రాద్రి జిల్లా సమగ్ర అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఆదివారం ఐటిసి విశ్రాంతి భవనంలో జిల్లా సమగ్రాభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు, భద్రాచలం అభివృద్ధికి బిపిఎల్ ద్వారా సిఎస్ఆర్ నిధులు కేటాయింపు, సీతమ్మ సాగర్, సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు నిధులు మంజూరు, భూ సేకరణ, పోడు సమస్య, జిల్లాలో శాంతి భద్రతలు పరిస్థితులు, ఆంధ్రలో కలిసిన 5 పంచాయితి లు తిరిగి తెలంగాణలో విలీన ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ఎస్పీ డాక్టర్ వినీత్ లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భద్రాచలం జిల్లాలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పనులు వాటి పురోగతిపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి నివేదికల రూపొందించాలని చెప్పారు. జిల్లాకు సంబంధించి శాంతి భద్రతలు, రెవెన్యూ, గోదావరి, ఇసుక రవాణా, వివిధ శాఖల ద్వారా చేపట్టిన పనులను ఈ సీజన్ లో పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు, పోడు భూములు, భూ సమస్యలు, అన్ని శాఖల పెండింగ్ పనులు, మధ్యలో ఆగిపోయిన పనులు సత్వరమే పూర్తి చేయాలని చెప్పారు. పరిపాలనలో నిర్లక్ష్యం, అలసత్వం, అవకతవకలకు తావు లేకుండా ప్రజలకు సుపరిపాలన అందించేందుకు అన్ని శాఖలను బలోపేతం



చేయాలని చెప్పారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలు గిరిజన ప్రాంతమని, గిరిజనులు ఎక్కువగా నివసిస్తున్న జిల్లా అని ప్రభుత్వం చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేసి జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగాన నిలపాలని మంత్రి స్పష్టం చేశారు. భద్రాచలం పట్టణ అభివృద్ధికి ఐటిసి నుండి సిఎస్ఆర్ నిధులను ప్రతి ఏటా 2.50 కోట్ల రూపాయలను జిల్లా కలెక్టర్ కు అందచేయాలని చెప్పారు. రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో కలిసిన ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి మన రాష్ట్రంలో విలీనం చేయడానికి ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. భద్రాచలం అభివృద్ధిలో ఐదు పంచాయతీలు చాలా కీలకమని చెప్పారు. త్వరలో నే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. జిల్లాకు సంబంధించి ఎలాంటి సమస్యలు రావొద్దని చెప్పారు. రామాలయం అభివృద్ధితో భద్రాచలం పట్టణ అభివృద్ధికి పట్టణంలోని రహదారులను, డివైడర్లు ఏర్పాటు తదిరత ఏర్పాట్లు కు ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పారు.

## యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అవేస్ చిస్టి వివాహ వేడుకలో పాల్గొన్న ప్రముఖులు





సీ కే న్యూస్ భువనగిరి ప్రతినిధి (శ్రీలత) డిసెంబర్ 17:భువనగిరి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అవేస్ చిస్టి వివాహం శనివారం సాయంత్రం ఓ.ఆర్ ప్యాలెస్ బండ్లగూడ లో జరిగింది.పార్టీలకు అతీతంగా పలువురు రాజకీయ నాయకులు,వ్యాపారవేత్తలు వధూవరులను శుభాకాంక్షలు తెలియజేసి నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. వివాహ వేడుకకు నాంపల్లి ఎమ్మెల్యే మజీద్ హుస్సేన్, భువనగిరి జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారితోపాటు పిసిసి ప్రధాన కార్యదర్శి ఖజా ఫక్రుద్దీన్,ప్రముఖ భువనగిరి వ్యాపారవేత్త క్రిస్టల్ గార్డెన్ అధిపతి మజీద్ బాబా జిల్లా కాంగ్రెస్ నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, సాజిద్, మజర్, ఎండి ఫరూక్ ఖాద్రి,ఈనాడు పత్రికా విలేకరులు ఎండి అహ్మద్,ఎండి సాజిద్, ఎండి మాజార్,రమేష్,ఎండి షఫీ ఉద్దీన్,ఎండి లయిక్ అహ్మద్, ఎండి కౌసర్,ఎండి బారి ,మొహమ్మద్ అతహార్ శుభాకాంక్షలు తెలియజేసి వధూవరులను ఆశీర్వదించారు.

## మంత్రి గా బాధ్యతలు స్వీకరించిన కొండా సురేఖ కి శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి జూపల్లి

- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురవస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- రాష్ట్ర అటవీ శాఖ,పర్యావరణ శాఖ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

సీ కే న్యూస్ ప్రతినిధి / కొల్లాపూర్ :తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఆదివారం అటవీ శాఖ,పర్యావరణ శాఖ మరియు దేవాదాయ శాఖ మంత్రి గా బాధ్యతలు స్వీకరించిన కొండా సురేఖ కి రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పుష్పగుచ్ఛం అందించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం సచివాలయంలో ఆమె ఛాంబర్ పక్కనే ఉన్న



మంత్రి జూపల్లి ఛాంబర్ కు కొండా సురేఖ విచ్చేసి పుష్పగుచ్చం అందించి జూపల్లి కృష్ణారావు కి కూడా మంత్రి బాధితుల స్వీకరించినందున శుభాకాంక్షలు తెలియజేశారు

## వి ఆర్ కె పురంలో చేయూతలిస్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం





సీకే న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండల ప్రతినిధి ప్రశాంత్ డిసెంబర్ 17.ములుగు జిల్లా వెంకటాపురం మండలం వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు చిడెం సాయి ప్రకాష్ ఆధ్వర్యంలో రక్తహీనత వ్యాధితో బాధపడుతున్న పిల్లలు కొరకు రక్తదాన శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటాపురం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రేఖ అశోక్ హాజరై రక్తదానం చేసినటువంటి సుమారు 20 మంది యువకులకు సర్టిఫికెట్లను ఎస్ఐ రేఖ అశోక్ చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల సర్పంచ్ సంఘం అధ్యక్షురాలు వి ఆర్ కె పురం సర్పంచ్ పూనెం శ్రీదేవి, బి ఆర్ ఎస్ మండల అధికార ప్రతినిధి డర్ర దామోదర్, యూత్ రాంప్రసాద్, నాగేశ్వరరావు, దినేష్, సతీష్, నాని, రవి, శ్రీను, నరేందర్, గుండమ్మల మధు, గ్రామపంచాయతీ సిబ్బంది వెంకటేష్, సతీష్ ,తదితరులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 17,
టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు కేటీపీఎస్ కార్మిక నాయకులు గొర్రె వేణుగోపాల్ నివాసంలో కేటీపీఎస్ కార్మిక నాయకులు కట్కూరి రవి, గొర్రె వేణుగోపాల్ లతో కలిసి కేటీపీఎస్ లోని సమస్యల పట్ల చర్చించారు. కార్మికుల సమస్యలను, ఆర్టిజన్ సమస్యలను సాధ్యమైనంత త్వరగా డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టివిక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు ను శాలువాతో సన్మానించి, పూలదండతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేటీపీఎస్ కార్మికులు పాల్గొన్నారు.

## విజయోత్సవ ర్యాలీ తో పాటు పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య గారు



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :తేదీ 18/12/2023 సోమవారం నాడు ఉదయం 10:00 గం.లకు మన ఆత్మకూరు పట్టణ కేంద్రంలో నివహించనున్న విజయోత్సవ ర్యాలీ లో పాల్గొననున్న ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ బీర్ల ఐలయ్య గారి చేతుల మీదుగా సీసీ రోడ్లు, ముదిరాజు సంఘం భవనం, రజక సహకార సంఘం భవనం, పద్మశాలి సంఘ భవనం,మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అదనపు గది లను ప్రారంభించనున్నారు. కావునా పట్టణ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ సమయానికి హాజరు కావాలని కోరుతున్నాము
ఆత్మకూరు సర్పంచ్ జన్నాయికోడే నగేష్ గారు

# అన్నారుగూడెంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన వీడీసీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జున్ రావు..







**ఖమ్మం జిల్లా తల్లాడ మండలం సీకే న్యూస్ రిపోర్టర్ విజయ్, డిసెంబర్ :17:** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ఆదివారం హనోకు ఐకేర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్నవారు పరీక్షలు చేయించుకుని కళ్ళద్దాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నారని, గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్టులు ఆనాకర్ రావు, మాధవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య, షేక్. యాకూబ్ పాషా, పాస్టర్స్ ఏసురత్నం, జేసుదాసు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె మెచ్చిన పంతులు..... ఈ చైతన్య స్వామి.......

- ఆయన కనపడగానే ఆనందంతో కేరింతలు కొట్టిన గిరిపుత్రులు.....
- మా పల్లె దేవుడు మా చైతన్య స్వామి అంటున్న కొండరెడ్లు....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 17,** భద్రాచలం శ్రీ అహోబిల మఠం లో ప్రధాన అర్చకులు గా ఉంటూ శ్రీ నృసింహ సేవా వాహిని అనే సంస్థను స్థాపించి మన్యం బిడ్డలకు కొండంత అండగా ఉంటూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న ఓ యువ పూజారి డా. కృష్ణ చైతన్య స్వామి.ఆయన అడుగుపెడితే చాలు అని మురిసిపోయే పల్లెలెన్నో నేటికి మనకు తారసపడతాయి. ఎందుకంటే 2022-23 లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని చాలా పల్లెలు ఎన్నోసార్లు వరదల్లో నీట మునిగిపోతే కొండలు గుట్టలు దాటి అర్ధ రాత్రిల్లు సైతం అన్నం పెట్టి నేనున్నాను అనే భరోసా ఇచ్చిన పేదోళ్ల పెద్ద కొడుకు ఈ చైతన్య స్వామి. కొన్ని గ్రామాలకు పడవలు ద్వారా ఆహారం నిత్యావసర సరుకులు ఇచ్చి భరోసా ఇచ్చిన పేదోళ్ల భగవంతుడు ఈ చైతన్య స్వామి, ప్రస్తుతం వాళ్ళ స్థితిగతులు ఎలా ఉన్నాయో తెలుసుకుందామని నాడు సర్వం కోల్పోయిన అనేక పల్లెలను సందర్శిస్తూ వారి బాగోగులు తెలుసుకుంటూ ఆపద లో ఉన్న కొద్దిమంది గిరిజన బిడ్డలకు ఆర్థిక చేయూతనిచ్చి నిజమైన సేవకుడుగా నిలిచారు. ఈ చైతన్య స్వామి.అందులో భాగంగానే ఆదివారం చింతూరు మండలం లోని మద్దిగూడెం గిరిజన బిడ్డల బాగోగులు తెలుసుకోవడానికి వెళ్లగా గ్రామస్తులు స్వామిని పట్టుకొని ఆనందం తో కన్నీళ్లు పెట్టుకోవడం మమ్మల్ని ఆశ్చర్యానికి గురిచేసింది అంటున్నారు కొందరు భక్తులు, మేము ఆపదలో ఉన్నప్పుడు ఈ దట్టమైన అడవిలోకి మమ్మల్ని వెతుక్కుంటూ వచ్చి మాకు అండగా ఉన్న స్వామిజీ ని జీవితాంతం గుర్తుంచు కుంటామని, అలానే ప్రతి రోజు వారి దినచర్య గురించి స్వామిజీ తో సరదాగా ముచ్చటించారు ఆ గిరిపుత్రులు, ఈ సందర్భంగా చైతన్య స్వామి మాట్లాడుతూ నిజంగా ఇంత మంది గుండెల్లో స్థానం సంపాదించుకోవడం మా పూర్వజన్మ సుకృతమని ఇంట్లో ఉండి సమాజం కోసం మాటల రూపం లో చెప్పే వారు, అవకాశం ఉంటే ఒక్కసారి వాళ్ళ భాదలు దగ్గరుండి చూస్తే తెలుస్తుందని అన్నారు. నిజం గా మన్యం బిడ్డలకు చైతన్య స్వామి లాంటి మంచి మనసున్న మహాత్ముడు దొరకడం చాలా అదృష్టమనే చెప్పవచ్చు.అవకాశం ఉంటే వారు చేస్తున్న సేవలో మనం కూడా పాల్గొందాం.అలానే పల్లెల్లో నిస్వార్థమైన సేవలు చేస్తున్న చైతన్య స్వామికి పలువురు అభినందనలు తెలిపారు.

# మమతా హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం...

**కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి...**



**ఎల్బీనగర్, సీకే న్యూస్ :** ఎల్బీనగర్ నియోజకవర్గం బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ ఫేస్ - 2 సంక్షేమ సంఘం భవనంలో మమతా హాస్పిటల్ వారి సహకారంతో బిఎం రీహాబిలిటేషన్ సెంటర్ వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. శుభాష్ , డా. హాజర్, డా. దివ్య, డా. శుష్మితా, కాలనీ అధ్యక్షులు శుభోద్ శివకుమార్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, కోశాధికారి దిలీప్ రెడ్డి, సహాయ కార్యదర్శి రామకృష్ణ రెడ్డి, పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెవైఎం సెక్రటరీ పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ దేవాలయం భూమి పూజ...



**అబ్దుల్లాపూర్మెట్, సీకే న్యూస్ :**అబ్దుల్లాపూర్మెట్ మండలం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పసుమామల శ్రీనగర్ కాలనీలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ దేవాలయం కోసం భూమి పూజ శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ చైర్పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సహకార సంఘ బ్యాంక్ డైరెక్టర్ కొత్తపల్లి జయపాల్ రెడ్డి, మూడో వార్డు కౌన్సిలర్ మోతే మణెమ్మ రామలింగం, కోఆప్షన్ నెంబర్ చర్లపల్లి శంకరయ్య గౌడ్ మాజీ కౌన్సిలర్ గౌని భాస్కర్ గౌడ్, దేవస్థానము కమిటీ సభ్యులు, శ్రీనగర్ కాలనీ కమిటీ, కాలనీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి కోరిన బుద్ధ విహార్ కమిటి

- పోచారం మున్సిపాలిటీ లో ప్రపంచ శాంతి కోరిన బుద్ధ విహార్ కమిటి, బుద్ధుడి తీర్థ క్షేత్రంగా తీర్చిదిద్దుతాం
- సొంకాంబ్లే బాలాజీ (ప్రెసిడెంట్, కపిలవస్తు బుధ విహార్ ట్రస్ట్, అన్నోజిగూడ)



**ఘట్కేసర్: సీకే న్యూస్ :** ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 140వ వారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ రోజు ముఖ్యఅతిథిగా సొంకాంబ్లే బాలాజీ (ప్రెసిడెంట్, కపిలవస్తు బుద్ధ విహార్ (ట్రస్ట్), జే.రమాబాయి, వైస్ ప్రెసిడెంట్,కపిలవస్తు బుద్ధ విహార్ (ట్రస్ట్), మరియు కే.శంకర్(జనరల్ సెక్రటరీ, కపిలవస్తు బుద్ధ విహార్ ట్రస్ట్) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, బాలాజీ గారు పోచారం మున్సిపాలిటీ లో మేము అందరం మహారాష్ట్ర నుంచి 300 బుద్ధిష్ట్ కుటుంబాలు వలస రావడం జరిగింది, మేము ఇక్కడికి వచ్చి 40 సంవత్సరాలు అవుతుంది. మేము అందరం ఇక్కడే ఉంటున్నాము. మాకు 2300 గజాలు భూమి అపుడు గ్రామపంచాయతీ ఉన్న అన్నోజిగూడ గ్రామపంచాయతీ సర్పంచ్ తీర్మానం చేసి మాకు బుద్ధ విహార్ కట్టుకోడానికి ఇవ్వడం జరిగింది. కానీ పోచారం మున్సిపలిటీ ఏర్పడే తర్వాత అందులో నుంచి 1000 గజాలు ఫంక్షన్ హాల్ కోసం తీసుకోవడం జరిగింది, అది పోచారంలో ఉన్న ఉంటుంది అందరి ప్రజలకోసం నిర్మించబడింది. ఉన్న 1300 గజాల భూమిలో మాకు బుద్ధ విహార్ కట్టుకోడానికి మున్సిపాలిటీ నుండి పర్మిషన్ ఇవ్వట్లేదు. మేము 40సంవత్సరాల నుండి తెలంగాణ లో భాగం ఇపోయాము. మేము కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి టాక్సలు కడుతున్నాము మాకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఏ ఒక పథకం కూడా అమలు కావట్లేదు. మమల్ని కూడా మనుషులుగా గుర్తించి మమల్ని కూడా మీ అందరి లాగే మీతో భాగస్వామ్యం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము. మా అందరి చివరి శ్వాస వరకు బుద్ధ, జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, అంబెడ్కర్, కాన్షిరాం ఆశయాలకోసం జీవిస్తాం. మాకు బుద్ధ విహార్ కట్టడానికి పర్మిషన్ ఇస్తే ఎక్కడ లక్ష్మి నర్సింహా కాలనీ లో ఒక బుద్ధ విహార్ తీర్థ క్షేత్రంగా మారుస్తాము. దాని ద్వారా మున్సిపాలిటీ కూడా పేరు వచ్చి కీర్తి వస్తుంది అని తెలియజేస్తున్నాము. ఈ విధమైన కార్యక్రమాలతో ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. గురు ఘాసిదాస్ 267వ జయంతి సందర్భంగా బాలాజీ గారు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గురు ఘాసిదాస్ జయంతి సందర్భంగా ఆయన జీవిత చరిత్రని తెలియజేశారు అరుణ్ కుమార్. గురు ఘాసిదాస్ ఛత్తీస్గఢ్లోని రాయ్పూర్కు 130 కిలోమీటర్ల దూరంలో ఉన్న గిరోధ్పురి గ్రామంలో 1756 డిసెంబర్ 18న అంటరాని కుటుంబంలో జన్మించారు. ఘాసిదాస్ దుష్పరిపాలన, దోపిడీ మరియు దోపిడీల సామాజిక-రాజకీయ వాతావరణంలో జన్మించాడు. గురు ఘాసిదాస్ హిందూ కుల-వ్యతిరేక సమాజంలో అంటరాని వర్గాలకు నిర్దిష్టమైన దోపిడీ చేదు అనుభవాలను ఎదుర్కొన్నారు. చిన్నప్పటి నుండి అతను సామాజిక అసమానతలను తిరస్కరించడం ప్రారంభించాడు మరియు తన సంఘం ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకోవడానికి మరియు పరిష్కారాలను కనుగొనడానికి, అతను భారతదేశంలోని ప్రస్తుతం ఛత్తీస్గఢ్ రాష్ట్రమైన భారతదేశంలోని ఆ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించాడు మరియు అంటరాని వర్గాలందరికీ సమాన హక్కులను సూచించాడు. గురు ఘాసిదాస్ ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో సత్నామీ సంఘం స్థాపకుడు. భారతదేశంలోని ఛత్తీస్గఢ్లో " సత్నామ్ " (అంటే "సత్యం") మరియు సమానత్వం ఆధారంగా సత్నామీ సంఘాన్ని స్థాపించారు . గురువు యొక్క బోధనలు మరియు తత్వశాస్త్రం సిక్కు మతాన్ని పోలి ఉంటాయి. సత్నామ్ పంత్ ఘాసిదాస్ రూపొందించిన సూత్రాలపై ఆధారపడి ఉంటుంది. సత్నామ్ అంటే మంచి పనికి మంచి పేరు. సత్నామిన్ సూత్రాల ద్వారా గురు ఘాసిదాస్ ఒక సామాజిక-మత క్రమాన్ని ప్రారంభించాడు, ఇది బ్రాహ్మణుల ప్రధాన స్థానాన్ని తిరస్కరించింది మరియు దోపిడీ మరియు క్రమానుగత కుల వ్యవస్థను పూర్తిగా కూల్చివేసింది. 1901 జనాభా లెక్కల ప్రకారం దాదాపు 4,00,000 మంది సత్నాం పంత్ సూత్రాలకు కట్టుబడి ఉన్నారు. 1857 నాటి భారత స్వాతంత్ర్య యుద్ధంలో ఛత్తీస్గఢ్కు చెందిన మొదటి అమరవీరుడు వీర్ నారాయణ్ సింగ్ కూడా గురు ఘాసిదాస్ బోధనలచే తీవ్రంగా ప్రభావితమయ్యాడు. గురు ఘాసిదాస్ 1836లో ఎనభై సంవత్సరాల వయస్సులో మరణించారు, అయితే అతని వారసత్వం కళ, కవిత్వం, పాటలు మరియు రాజకీయాల రూపంలో ఇప్పటికీ సజీవంగా ఉంది. ఛత్తీస్గఢ్ ప్రభుత్వం సంజయ్-దుబ్రి టైగర్ రిజర్వ్లో కొంత భాగానికి అతని పేరు పెట్టారు, అది గురు ఘాసిదాస్ నేషనల్ పార్క్ . వారు " గురు ఘాసిదాస్ విశ్వవిద్యాలయ " అనే కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని కూడా ప్రారంభించారు అని తెలియజేసారు, అలాగే డా. బాబాసాహెబ్ అంబెడ్కర్ మహిళల కోసం చేసిన కృషి కూడా గుర్తుచేశారు అరుణ్ కుమార్. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఎం.అరుణ్ కుమార్. సూక్తి ప్రిన్సి చెప్పారు : మహిళలు సాధించిన పురోగతి స్థాయిని బట్టి నేను సంఘం యొక్క పురోగతిని కొలుస్తాను. మహిళల సహకారం లేకుండా ఐక్యత అర్థరహితం. చదువుకున్న మహిళలు లేకుండా విద్య ఫలించదు మరియు మహిళల బలం లేకుండా ఆందోళన అసంపూర్ణంగా ఉంటుంది. అని అంబేద్కర్ మాటలు గుర్తుచేశారు. ఈ కార్యక్రమం లో ఎం.నర్సింగ్ రావు, మేకల నర్సింగ్ రావు, చల్లపురం నారాయణ, బాలానగర్ గణేష్ గౌడ్, రమాబాయి, రేఖ బాయి, ముద్రక బాయి, ఎస్.ప్రీతీ, కే.సుశాంత్, జే.సిద్ధార్థ్, జే.సిద్ధేషు, ఎస్.రాజకానిష్, కే.శంకర్, ఆనంద్ దుర్గే, వై.వెంకటేశ్వర్ రావు, కృష్ణం రాజు, డీ.సుమన్, గైక్వాడ్ సురేష్, ఈ.విష్ణు, ప్రిన్సి దుర్గే, తృప్తి దుర్గే మరియు తదితరులు పాల్గొన్నారు.

# చేగుంటలో ఘనంగా జాతీయ పెన్షనర్స్ దినోత్సవం



**సీ కే న్యూస్ చేగుంట రిపోటర్.కొండి శ్రీనివాస్.డిసెంబర్.17** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో నేడు ఘనంగా జాతీయ పెన్షనర్స్ దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘ కార్యాలయంలో సీనియర్ విశ్రాంత ఉద్యోగులైన కరణం నర్సింలు, కాశెట్టి రాములు, వర్గంటి నాగరాజు, లను సభ్యులు ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో, ప్రకాష్, మైపాల్, పోచయ్య, మాణిక్యం, చక్రపాణి,వెంకటరెడ్డి,తదితరులు పాల్గొన్నారు,

# సింగరేణిని సమాధి చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు.



**టేకులపల్లి సీకే న్యూస్ :**సింగరేణిలో 27న గుర్తింపు సంఘ ఎన్నికలు జరగబోతున్నాయి.ఈ ఎన్నికలలో విప్లవ కార్మిక సంఘాల తరపున పోటీ చేస్తున్న గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం చక్రంలో సుత్తి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గోదావరిలో బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు, ఐఎఫ్ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్ పిలుపు నిచ్చారు. కొత్తబావులు,ఉద్యోగ భద్రత, హక్కుల పరిరక్షణ,రక్షణ చర్యల అమలు,సుటబుల్ ఉద్యోగం, సమస్యల పరిష్కారం,పై రవిలకు వ్యతిరేకంగా పోరాడే వారికి అవకాశం కల్పించాలని వారు కోరారు ఎన్నికల ప్రచారంలో భాగంగా కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో ద్వారా మీటింగు జరిగింది ఈ ప్రచార సభకు జి.ఎల్.బి.కె. ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బయ్యా వరప్రసాద్ అధ్యక్షత వహించారు

ఈ కార్యక్రమంలో గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం (జి ఎల్ బి కే ఎస్) రాష్ట్రప్రధానకార్యదర్శి జే.సీతారామయ్య,ఐఎఫ్ టియు రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రాసుద్దీన్,రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్,టిజిఎల్బికేస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గవిని నాగేశ్వర రావు,ఐఎఫ్ టియు జిల్లా కార్యదర్శి కే.సారంగపాణి తదితరులు పాల్గొన్నారు

# మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి అఖిలపక్ష పార్టీలను పిలిచి సమావేశపరచాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**



**చౌటుప్పల్. సీకే న్యూస్ :**మునుగోడు నియోజకవర్గంలో ఇప్పటికీ అభివృద్ధి కానీ అమలుకు నోచుకోని గ్రామాలు, హామీలు ఉన్నాయని వాటిని వెంటనే అమలు చేసే విధంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం స్థానిక శాసనసభ్యులు అఖిలపక్ష పార్టీలను పిలిచి సమావేశపరచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. ఆదివారం జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కార్యదర్శి వర్గ సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా అనేక గ్రామాలు స్థానిక సమస్యలకు నిలయాలుగా మారాయని గత పాలకులు వాటి అభివృద్ధిని మర్చిపోయి పదవులు కాపాడుకోవడం కోసం పాకులాడారు తప్ప అభివృద్ధిని మరిచి పరిపాలన సాగించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా నాణ్యమైన విద్య. మెరుగైన వైద్యం మరియు గ్రామాలలో మౌలిక సదుపాయాలు దూరమయ్యాయని వారు అన్నారు. ఇప్పటికీ కొన్ని గ్రామాలలో అంతర్గత డ్రైనేజీ సదుపాయం లేక, సిసి రోడ్లు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చౌటుప్పల మండల కేంద్రంలో మరియు మిగతా మండలాలలో ఇండోర్ స్టేడియంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మెరుగుపరిచి గ్రామీణ స్థాయి యువతను, ప్రజల ఆరోగ్యాలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని వారు గుర్తు చేశారు. గత ప్రభుత్వం ప్రజా సమస్యలు వినడానికి కూడా సమయం ఇచ్చిన పరిస్థితి లేదని ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సమస్యల కోసం ప్రత్యేకమైన సమయం కేటాయించడం సిపిఎం పార్టీగా ఆహ్వానించ దగ్గ విషయమని వారు అన్నారు. ఈ నేపథ్యంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం స్థానిక శాసనసభ్యులు అఖిలపక్ష పార్టీలను పిలిచి సమావేశం ఏర్పాటు చేసి అభివృద్ధిపై చర్చించాలని వారు అన్నారు. వీరితోపాటు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, బండారు నరసింహ, గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శివర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, బొజ్జ బాలయ్య, రాగిరి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాయల రాజసంగా... త్యాగాలు



## పార్టీకి విధేయుడునని మరోసారి నిరూపించుకున్న నాయకుడు...

- ◆వరుసగా రెండవసారి చేజారిన అవకాశం అయినా పార్టీ అభ్యర్థి గెలుపుకై అలుపెరుగని పోరాటము చేసిన రాయల నాగేశ్వరరావు...
- ◆జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో మంచి పేరు సంపాదించిన స్థానిక సంస్థల MLC ఎన్నికలు...
- ◆నాడు పార్టీ కోసం భట్టి విక్రమార్క ఆదేశాలతో భరిలో నిలిచి నాటి అధికార పార్టీ కి ముచ్చెమటలు పట్టించిన రాయల....
- ◆ఎంపీ గా అవకాశం వస్తే ఆయన రుణం తీర్చుకోవాలని పార్టీలకు అతీతంగా అనుకుంటున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ లు....
- ◆ఆయనకి కలిసి రానున్న బలమైన సామాజిక వర్గం సమీకరణాలు,డిప్యూటీ సీఎం,ఇద్దరు మంత్రులు సైతం మొగ్గు.




సీకే న్యూస్ హైదరాబాద్ : ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ రాజకీయాల్లో గత కొంతకాలంగా బలంగా వినిపిస్తున్న పేరు రాయల నాగేశ్వరరావు ముదిగొండ మండలానికి చెందిన రాయల కుటుంబం మొదట నుండి రాజకీయ కుటుంబం,మారిన రాజకీయ సమీకరణాల్లో భాగంగా 2009 లో సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీ నుండి పాలేరు నియోజకవర్గం ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు రాయల అనంతరం ఉమ్మడి రాష్ట్రం లో జరిగిన రాజకీయ మార్పులో భాగంగా నాడు చిరంజీవి పార్టీని కాంగ్రెస్ లో వీలనం చేశారు నాటి నుండి రాయల నాగేశ్వరరావు కాంగ్రెస్ లో కొనసాగుతున్నారు...

2014 లో స్వర్గీయ రామిరెడ్డి వెంకట రెడ్డి గారికి నాటి ఎన్నికల్లో పని చేసిన రాయల ఆయన గారి మరణాంతరం జరిగిన ఉప ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుచరిత రెడ్డి గారికి పని చేసి నాడు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గౌరవప్రదమైన ఓట్లు సాధించడంలో కీలకపాత్ర పోషించారు....

ఉప ఎన్నికల్లో పార్టీ ఓటమి అనంతరం రాయలే నియోజకవర్గంలో ఉంటూ పార్టీ క్యాడర్ కు అందుబాటులో ఉంటూ 2018 ముందస్తు ఎన్నికల సమయానికి పార్టీకి బలమైన క్యాడర్ ను తయారు చేసి అక్కడ గెలవడానికి అన్ని ఏర్పాట్లు చేశారు కానీ పార్టీ నాడు కందాల ఉపేందర్ రెడ్డి నీ అభ్యర్థిగా నిర్ణయించింది.పార్టీ నిర్ణయాన్ని పాటిస్తూ కందాలను ఊరు,వాడా,పల్లె,గూడెం,తండాలకు తిప్పుతూ ప్రచారం మొత్తం తన భుజస్కంధాలపై వేసుకొని ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలుపు తీరాలకు చేర్చిన నాయకుడు రాయల..పలితాలు వచ్చిన కొన్ని నెలలకే నాటి కాంగ్రెస్ ఎమ్మెల్యే పార్టీ పిరాయించి వెళ్తే మళ్ళీ 2019 నుండి పాలేరు లో పార్టీ బాధ్యతలు స్వీకరించి క్యాడర్ కు చేదోడు వాదోడుగా ఉంటూ వారి కష్ట సుఖాలు పంచుకుంటూ అధికార పార్టీ నాయకుల ఆగడాలను అడుగడునా అడ్డుకుంటూ పార్టీ ఇచ్చిన అన్ని కార్యక్రమాలను చేస్తూ 2023 ఎన్నికలకు క్యాడర్ ను సమాయత్తం చేశారు.... రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీ ఉన్నదా అని ప్రజలు అనుకుంటున్న సమయంలో రాష్ట్రంలో నాడు జరిగిన స్థానిక సంస్థల MLC ఎన్నికల్లో నాటి సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలతో కధనరంగంలోకి దూకి పార్టీకి బలమే లేని చోట యావత్తు రాష్ట్రం మొత్తం ఖమ్మం వైవే చూసేలా చేశాడు రాయల నాటి MLC ఎన్నికలకు కాంగ్రెస్ బలం 94 కాగా కాంగ్రెస్ పార్టీకి 274 ఓట్లు రావడంతో ఒక్కసారిగా జిల్లా లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ఉత్తేజంతో ఉరకలేసింది... మళ్ళీ 2023 ఎన్నికలకు ముందు జరిగిన రాజకీయ పునరేకీకరణ లో భాగంగా మల్లోకసారి ఆయన తన సీటు ను త్యాగం చేయల్సిరావడం జరిగింది అయినా పార్టీ నిర్ణయాన్ని శిరసావహించి అభ్యర్థి గెలుపు తన శక్తికి మించి సహకరించి గెలుపు లో ప్రధాన భూమిక పోషించారు... నాడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నేరుగా ప్రతి నియోజకవర్గం లో ఉన్న ప్రతి స్థానిక ప్రజా ప్రతినిధులతో నేరుగా సంబంధాలను బలోపేతం చేసుకున్న రాయల వారితో ప్రతి నిత్యం టచ్ లో ఉంటున్నారు.వారిలో కూడా పార్టీలకు అతీతంగా రాయల మీద సానుభూతి ఉన్నది.నాడు ఓటమి కారణంగా ఆయనకు అవకాశం వస్తే కచ్చితంగా పని చేయాలని వారు కృతనిత్యమతో ఉన్నారు అలాగే పాలేరు నుండి రెండు సార్లు అవకాశం చేజారడం పార్టీకి నిబద్ధతతో ఉండటం,ముఖ్య నాయకులతో కలుపుగోలుగా ఉండటం వలన రాయలకు ఈసారి ఎంపీగా అవకాశం వస్తే గెలుపు నల్లేరు మీద నడకే ....

# రుక్సార్ ధిల్లాన్.. దిల్ బ్లాస్ట్ అయ్యే గ్లామర్!

ప్రస్తుతం అందాల భామల హాట్ ఫోటోషూట్ లు చూడాలంటే వెంటనే ఇన్ స్టాగ్రామ్ లోకి వెళ్ళిపోతున్నారు. ఒకప్పుడు సినిమా అవకాశాల కోసం అందాల భామలు ఫోటో షూట్ లు చేసుకొని వాటిని ప్రొడక్షన్ హౌస్ లకి పంపించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. దర్శక, నిర్మాతలు ఎవరైనా హీరోయిన్స్ కావాలంటే సోషల్ మీడియాలో ఇన్ స్టాగ్రామ్ లో వాలిపోతున్నారు. గ్లామర్ బ్యూటీస్ కూడా తగ్గేది లే అనే విధంగా ఎప్పటికప్పుడు హాట్ ఫోటోషూట్ లు చేస్తూ దూసుకుపోతున్నారు. లండన్ లో సెటిల్ అయ్యి ఇండియా వచ్చి మోడలింగ్ లో అడుగుపెట్టి హీరోయిన్ గా టర్న్ తీసుకున్న అందాల భామ రుక్సార్ ధిల్లాన్ కన్నడ సినిమాతో హీరోయిన్ గా కెరియర్ గా కెరియర్ ప్రారంభించిన ఈ భామ ఆకతాయి మూవీతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. తరువాత నేచురల్ స్టార్ నానికి జోడీగా కృష్ణార్జున యుద్ధం సినిమాలో నటించింది. తరువాత అల్లు శిరీష్ కి జోడీగా ఏబీసీడీ మూవీలో నటించింది. తెలుగులో చేసిన మూడు సినిమాలు ఆమెకి హిట్ ఇవ్వలేదు. తరువాత హిందీలోకి అడుగుపెట్టి అక్కడ ఒక మూవీలో నటించింది. నెక్స్ట్ విశ్వక్ సేన్ కి జోడీగా అశోకవనంలో అర్జున కళ్యాణం సినిమాలో నటించింది. అయితే మూవీలో ఆమెది మెయిన్ హీరోయిన్ రోల్ కాదు. ప్రస్తుతం కొత్త హీరోతో స్పార్క్ అనే



సినిమాలో నటించిన ఈ అమ్మడు త్వరలో ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. ఈ సినిమా మీదా రుక్సార్ ధిల్లాన్ భారీ హోప్స్ పెట్టుకుంది. ఈ బ్యూటీ గ్లామర్ పరంగా ఏ విధంగా కనిపించడానికైనా రెడీగా ఉంటుంది. అయితే తనని తాను షోకేస్ చేసుకునే స్థాయిలో క్యారెక్టర్స్ మాత్రం పడటం లేదు. సింపుల్ రోల్స్ మాత్రమే రుక్సార్ కి దొరుకుతున్నాయి. తాజాగా ఈ బ్యూటీ ఇన్ స్టాగ్రామ్ లో అదిరిపోయే గ్లామర్ ఫోటోలని షేర్ చేసింది. తన ట్రెడిషనల్ పంజాబీ డ్రెస్ లో కనిపించిన అందాలు నిండుగా కనిపించేలా ఫోజులు ఇస్తూ ఫోటోలని ఇన్ స్టాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ స్థాయిలో గ్లామర్ షో చేస్తే కచ్చితంగా అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయనే మాట నెటిజన్లు నుంచి వినిపిస్తోంది.

**అన్వేషి జైన్ ఫ్యాషన్ స్ఫూర్తిని మిరుమిట్లు గొలిపే క్లిక్‌లు**



**పింక్‌లో రకుల్ ప్రీత్ నుండి అద్భుతమైన ప్రదర్శన**



# రెడ్ డ్రెస్ లో రచ్చ చేస్తున్న అమ్మడు..!

సోషల్ మీడియా వచ్చాక హీరోయిన్స్ ఫోటో షూట్స్ కూడా చాలా ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. ఒకప్పుడు ఫోటో షూట్స్ అనేవి ఏదో ఒక మేగజైన్ తీస్తేనే చేసేవారు. కానీ ఇన్ స్టాగ్రాం వచ్చాక తమకంటూ ఒక స్పెషల్ ఫోటో గ్రాఫర్ ని హైర్ చేసుకుని వారితో రెగ్యులర్ గా ఫోటో షూట్స్ చేయిస్తున్నారు. ఎవరికి వారు ఎక్కడ తగ్గకుండా ఈ ఫోటో షూట్స్ ఉంటున్నాయి. ఫాలోవర్స్ ని ఎంటర్టైన్ చేసేందుకు ప్రతి హీరోయిన్ ఇప్పుడు ఫోటో షూట్స్ తో రెచ్చిపోతుంది.వీరిలో తనకంటూ ప్రత్యేకత తెచ్చుకునే ప్రయత్నం చేస్తుంది రకుల్ ప్రీత్ సింగ్. సినిమాల పరిస్థితి ఎలా ఉన్నా రకుల్ ప్రీత్ సింగ్ తన ఫాలోవర్స్ ని అలరించేందుకు రెగ్యులర్ ఫోటో షూట్స్ చేస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు రెడ్ కలర్ డ్రెస్ లో ఫోటో షూట్ చేసింది. బార్బీ డాల్ లా కనిపించేస్తున్న రకుల్ ఈ ఫోటో షూట్ షూట్ లో తన పరువాలతో ఆడియన్స్ ని తన వల్లో వేసుకునే ప్రయత్నం చేస్తుంది. స్టైల్ కి కేరాఫ్ అడ్రస్ లా రకుల్ తన ట్రెండీ లుక్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. లేటెస్ట్ గా వచ్చిన రెడ్ కలర్ డ్రెస్ లో స్లీవ్ లెస్ అందాలతో రచ్చ చేస్తుంది అమ్మడు. తన గ్లామర్ ఫోటోలతో ఫాలోవర్స్ కి నిద్రలేకుండా చేయాలని గట్టిగా ఫిక్స్ అయినట్టు ఉంది అమ్మడు. అందుకే తన ఫోటో షూట్స్ తో వారి హృదయాలను గాయం చేస్తుంది. ఇక రకుల్ సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం హిందీలో అయలాన్ తమిళంలో ఇండియన్ 2 సినిమాల్లో నటిస్తుంది. కొండపొలం తర్వాత తెలుగులో పెద్దగా అవకాశాలు రాబట్టుకోలేని రకుల్ ఇక్కడ కెరీర్ దాదాపు ముగిసినట్టే అని ఫీల్ అవుతుంది. అయితే రకుల్ ఫ్యాన్స్ మాత్రం మళ్లీ అమ్మడిని వరుసగా తెలుగు సినిమాల్లో చూడాలని కోరుతున్నారు. టాలీవుడ్ లో ఎంత త్వరగా అయితే స్టార్ క్రేజ్ తెచ్చుకుందో అంతే త్వరగా కెరీర్ గ్రాఫ్ పడిపోయేలా చేసుకుంది. తెలుగులో అన్ లక్కీ వెంటాడుతున్నా ఇప్పటికీ ఇక్కడ ఛాన్స్ వస్తే చేసేందుకు రెడీ అంటూ హింట్లు ఇస్తుంది. స్టార్ హీరోలతో కాకపోయినా టాలీవుడ్ యంగ్ హీరోలతో అయినా సరే జత కట్టేందుకు రెడీ అంటుంది రకుల్. మరి ఫోటో షూట్స్ ప్రభావంతో అయినా ఆమెకు తెలుగులో అవకాశాలు వస్తాయేమో చూడాలి.

